Reg. No. 1118. విడిపత్రిక అణ్ణర.

ఆంధ్రపత్రిక

300116 Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS. MONDAY, 29-5-1944 No. 50

ఉత్తరబర్మాలో వరాంగ్ 'మిత్రబలవశమైనది

మిట్కినాకు మైలుదూరంలో చైనాసేన

ప్రతిఅంగుళంభూమికీ గట్టిపోరు సాగుతున్నది

కాండీ, మే 27 : ఉత్తరబర్మాలో కామేంగ్ ఈశాన్యాన వరాంగ్ చైనాదళముల వశమైనదని ఆగ్నేయ ఆసియాకమాండ్ ప్రకటిస్తున్నది. కోహిమాకు ఆగ్నేయాన మూడు కొండస్థావరాలుకూడా మిత్రరాజ్య దళములచే ఆక్రమింపబడినవి. బిషెన్‌పూరువద్ద పర్వతపాద నమీపంలో కొన్నిస్థావరములలోనుండి జపాన్ సైనికదళాలను తరిమివేయడమైనది.

వరాంగ్ మిత్రబలముల కావడంచేత, దాని దరిదాపులలో తూర్పున కొండ ప్రాంతాలలో ఇక ఎన్నదగిన జపానుదళముల నిరోధం ఏమీ వుండదు. వరాంగ్ పడమట ఒక పెద్దసప్లయి స్టేషన్ చైనా దళముల వశమైంది. అందులో 5000 మంది సైనికులకు చాలినంత ఆహారం వున్నది. మందుగుండుసామగ్రి, ఆయుధాలు, ఇతర యుద్ధ పరికరాలు అందులో చాలావున్నవి. మరికొన్నిదళాలు మూలాక్వాంగ్ అనే పట్టణానికి దక్షిణాన ఒక వెయ్యిగజాలు పురోగమించినవి. ఉత్తరబర్మాలో మొత్తం ఈ అయిదుసేలలకూడా, షెర్జ్‌లోయ సంఖ్యకూడా కల్పితే, 9,000 మంది జపాను సైనికులు మరణించివుంటారు.

మిట్కినాకు మైల్‌దూరం

మిట్కినాకు మైల్‌దూరంలోనిమిత్ర సైనికదళాలు కొన్నివచ్చినవని అ. ప్రె. ప్రత్యేకవిలేఖరి వార్త. మిట్కినా ఉత్తరాన రెండుతావులలో జపాన్‌దళములు సాగించిన ఎదురుదాడులు విఫలమైనవి. మిట్కినానుండి పడమటికొనవరకు, కోహిమా- పాలెల్ మధ్యభాగంలోని యుద్ధరంగప్రాంతంలో నిస్సందేహంగా మిత్రబలములదే పైచేయి.

ఐతే జపానుసైన్యం కోహిమాప్రాంతంలో కందకాలు త్రవ్వుకుంటున్నది. అందుచేత అక్కడకంటె దానిని మరతించివేయడం కష్టసాధ్యమే కాగలదు. ముఖ్యంగా ఆరామూరా కొండవద్ద, కోహిమాకు మూడుమైళ్ల దూరంలో పోరు చాలా శ్రమకలిగిస్తుంది.

ప్రతి అంగుళానికీ అడ్డే

మిట్కినాను చుట్టివుండే చైనా-అమెరికాదళాలు క్రమంగా పురోగమనం సాగిస్తున్నవి. ఆకాశాన మబ్బులు, వర్షం విటివల్ల విమానచర్యలకు ఆటే అవకాశం లేకుండావున్నది మిట్కినా పడమట చైనాదళాలు 100 గజాలు పురోగమించినవి. ఈ ప్రాంతంలో జపాను బలములు తిరిగి తమ రక్షణలను పటిలంచేసుకుంటున్నవి. అంగుళం, అంగుళానికీ జపానుదళాలు మిత్రరాజ్య సైనికదళాల పురోగమనాన్ని ఆటంకపరుస్తున్నవని అ. ప్రె. ప్రత్యేక విలేఖరి వార్త. మొత్తాన మిట్కినా పడమట పాలీమేర సమీపంలోకి మిత్రరాజ్య దళాలు వచ్చి చేరివున్నవి. అక్కడ ఒక రైల్వేస్టేషను వున్నది. అది ఇప్పటికీ జపానువశమై వున్నది. దానికి ఇంకా ఆరుమైల్‌దూరంలో మిత్రసైనిక దళాలున్నవి. మిట్కినాపై మొదట జరిగిన దాడుల సమయంలో అనేకపర్యాయాలు ఈ స్టేషను చేతులు మారింది.

ఇంఫాల్ రంగంలో

ఇంఫాల్ ఆగ్నేయాన బిషన్‌పూర్ వద్ద సంఘర్షణలలో జపాను బలాలు చాల నష్టానికి లోనవుతున్నవి. ఇంఫాల్ రంగంలో మొత్తం మరణించిన జపాను సైనికులసంఖ్య 8,500 అని 14 వ సైన్య పరిశీలకుని అంచనా.

బిషన్‌పూర్ దక్షిణాన పదిమైళ్లలో గల మాయ్‌రాంగ్ జనపదం మిత్రదళాల అధీనమైందని తెలియవచ్చింది. బిషన్‌పూర్ దక్షిణాన 12 మైళ్లలో జపానుదళముల ఎదురుదాడి ఒకటి విఫలమైనది.

పాలెల్-టాము రస్తాలో జపానుదళాలు ఎదురుదెబ్బలు సాగించినవి గాని ఫలితం లేకపోయింది.

కలాడాన్ పైభాగాన, లాభావాకు పశ్చిమంగా గట్టిపట్టుదలతో జరిగిన ఎదురుదాడులు కొన్ని విఫలమైనవి.

జపాను అధీన స్థావరాలన్నింటిపై మిత్రరాజ్య విమానాలు యథావిధిగా దాడులు జరిపి విధ్వంసకచర్యలు సాగించినవి.

అరకాను రంగంలో 'రెండు సారంగాలప్రదేశం'లో మాంగ్‌డా-బుథిడాంగ్ రోడ్‌పై జపాను బలములకు గ్రద్ధ ఎక్కువౌతున్నదని తెలుస్తున్నది. ఈ ప్రాంతాన్ని తిరిగి తమ అధీనం చేసుకోవలెనని సంకల్పించి కాబోలు గస్తీదళాలు, రూసుకరావడాలు జపానుదళాలు కొంచెం అధికంగా సాగిస్తున్నవి.

నాగుపాము పగ

లక్నో, మే 27 : పగపట్టి నాగుపాము రామ్‌భరోసే అనే వ్యక్తిని చంపిన ఒకవార్త తెలియవచ్చింది. రామ్‌భరోసే ఒక నాగుపామును చంపాడు. దాని జంటపాము పగపట్టి, రామ్‌భరోసే పడుకుని వున్న స్థలాన్ని పసికట్టి, అతడు అరఅరయట నిద్రపోతూ వుండగా ప్రక్కలోకి ప్రాకి, కరచి చంపింది.

రామ్‌భరోసే మొదట నాగును చంపిన తర్వాత జంటపాము పగ పడుతుందని భయపడి, ఆ స్థలం జంటపాముకు తెలియకుండా వుంచాలని, దానిని తప్పుదారి పట్టించాలని ప్రయత్నించాడు. కాని రామ్‌భరోసే పామును చంపిన స్థలాన్ని రేవలం స్థిరణవల్ల జంట నాగు కనిపెట్టగలిగింది.

మదాం చియాంగ్

మాస్కోప్రయాణంవార్త అసత్యం

చుంకింగు, మే 27:

చైనాలోని కమ్యూనిస్టులు, చాంగ్ కైషేక్ సేనానితో కలసి పనిచేసేటట్లు ప్రోత్సహించవలసినదని స్టాలిన్‌ను కోరుటకుగాను చాంగ్ కైషేక్ పత్ని మాస్కోకు ప్రయాణమై వెళ్లనదని వదంతులుగా వున్నాయి.

ఈ వదంతులు కేవలం నిరాధారమైనవనీ, హాస్యాస్పదమైనవనీ, చాంగ్ పతి చైనాలోనే వున్నదనీ, ఇంతలో ఎక్కడికీ ప్రయాణమై వెళ్లేవుద్దేశం ఆమెకు లేదనీ, ఆమెకు స్వస్థతగా కూడా లేదనీ, హాల్లింగ్టన్ టాంగ్‌గారు నేడు ప్రకటించారు. టాంగ్‌గారు చుంకింగ్ ప్రభుత్వంలో ఇన్‌ఫర్మేషను శాఖకు సహాయమంత్రి, చాంగ్ సేనానికి పర్సనల్ కార్యదర్శి

శాంతిరక్షణ వేర ప్రపంచాధిపత్యం

పోర్చుగలు ఖండన

లిస్బన్, మే 27:

పోర్చుగలులో ఏకైక రాజకీయ పక్షమగు "యూనియోనాసినల్" యొక్క విదేశాంగశాఖసమావేశం నిన్న జరిగింది.

బ్రిటిషుదేశంతో మైత్రి సహకారాలు, పోర్చుగలుయొక్క విదేశాంగ నీతికి మూలసూత్రంగా నుండవలెనని ఆ సమావేశం నిశ్చయించింది. ఇదిగాక "ప్రపంచ శాంతిసంరక్షణ యనుపేరుతో, ఇతర దేశాలపై ఏదో ఒక్క దేశపు ఆధిపత్యాన్ని నెలకొల్పే పద్ధతిని ఈ సమావేశంవారు తీవ్రంగా ఖండించి, తాత్కాలికమాత్రం దానిని ఆమోదింపమని ప్రకటించారు."

భారతదేశము : అమెరికావర్తకులు

దేశపు రాజకీయ భవిష్యత్తు విషయమై ఆదుర్దా

యుద్ధానంతర వ్యాపారంగూర్చి ఒక భారత ఉన్నతోద్యోగితో వర్తకుల సంభాషణ

న్యూయార్కు, మే 27 : ఒక పెద్ద భారత ప్రభుత్వోద్యోగిని, అమెరికా వ్యాపార ప్రముఖులు కొందరు కలసి భారత అర్థికరాజకీయ భవిష్యత్తునుగూర్చి దీర్ఘంగా చర్చించినట్లు తెలియవచ్చింది.

భారతదేశములో అమెరికా వ్యాపారులు శ్రద్ధవహించవలసినంతటి పతి భారత స్వాతంత్ర్య స్వరూపం వారికి బాగా బోధపడలేదు. బ్రిటిష్‌వారుదాటిపోయినతర్వాత దేశంలో స్థితి భద్రంగా, నిలకడగా వుంటుందనివారికి నమ్మకం కలగకలేదు. ఈ రెండు సంగతులు స్థిరమైతే పెద్దమొత్తాలు పెట్టుబడిపెట్టడానికి అమెరికా ధనాఢ్యులు జంకరని ఆవ్యాపారప్రముఖుడు తెలియజేశాడని వినికి.

చర్చకు దిగిన అమెరికావారిలో చాలమంది పెద్దబ్యాంకర్లున్నారు. ఎగుమతి, దిగుమతివ్యాపారం సంగతిమాడా వారు చెప్పారు. ఇండియా ప్రస్తుతం 'ఋణదాత' దేశంగా వున్నది గనుక భారతదేశంలో పెద్ద పరిశ్రమల నిర్మాణానికి అవసరమైన యంత్రపరికరములను, వ్యాకరాయిక యంత్రపరికరములను అమెరికా సప్లయి చేయగలదట. అంతేగాక దైనందిక వాడుక వస్తువులలో కూడా అమెరికాకు ఇండియాలో మంచి మార్కెటు వుంటుందని అమెరికా వ్యాపారులు ఊహించి, అందుకై వారు ఇప్పటి నుంచీ తమ పరిశ్రమ నిర్వహణ విధానంలో తగిన మార్పులను చేస్తున్నారు. యుద్ధానంతరం ఇండియాలోని 40 కోట్ల జనాభా మార్కెటుకు వారు నిరీక్షిస్తున్నారు.

గాంధిజీకి క్రమశః ఆరోగ్యం

బొంబాయి, మే 27 : మహాత్ముని ఆరోగ్యం క్రమశః అభివృద్ధిచెందుతున్నదనీ, ఐతే నిన్నరాత్రినుంచీ రక్తపుపోటు ఒక పద్ధతిలో వుండక తగ్గుతూ హెచ్చుతూ వున్నదనీ తెలుస్తున్నది. వైద్యులు మామూలు ప్రకారం గాంధిజీని ఈ ఉదయం కూడా పరీక్షచేశారు. వీరు ఏ ప్రకటనను చేయలేదు.

మహాత్ముడు సేవాగ్రామం వెళ్లరా?

మహాత్ముడు బొంబాయికివచ్చి మూడవ వారం ప్రారంభమైంది. గాంధిజీ ఇక ఎక్కడవుంటే బాగుంటుందని వైద్యులు ఆలోచిస్తున్నారు. సేవాగ్రామంలోని తన ఆశ్రమానికి వెళ్లిపోవాలని తాను గాఢంగా వాంఛిస్తున్నట్లు గాంధిజీ ఒకవారం క్రితం తెలియజేశాడని తెలుస్తున్నది. మధ్య ఇండియాలో మే నెలలో అపరిమితమైన వేడిగా వుంటుంది కాబట్టి, గాంధిజీ వాంఛపట్ల వైద్యులు విముఖభావాన్ని కనబరిచారు. అంతేగ మహాత్ముడు సేవాగ్రామానికి వెళ్లే అవకాశం ఇప్పటిలో ఏమాత్రం లేదనే భావించవచ్చు. సేవాగ్రామం తర్వాత, మహాత్ముని కి పూనా అంటే ఎక్కువఇష్టం. బెంగుళూరుకు, లేదా ఖండాలాకు వెళ్లినా వెళ్లవచ్చు. మహాత్ముని ఎక్కడికి తీసుకుపోయేదీ ఇంకా నిర్ణయంకాలేదు.

జుహూను ఇప్పుడప్పుడే వదిలిపెట్టవద్దని సలహాఇస్తూ డాక్టరు బి. సి. రాయ్‌గారు గాంధిజీకి లేఖవ్రాసినట్లు యూనైటెడ్ ప్రెస్‌కు తెలుస్తున్నది. అంతేగ, మహాత్ముడు బహుశా జుహూలోనే మరికొన్నిరోజులు వుండవచ్చు.

అతండ్రి కొడుకు

అమెరికా అధ్యక్షులగు ప్రాంక్లిను రూజువెల్టుగారి రెండవకుమారుడు ఎలియటురూజువెల్టు (మధ్య) ఉత్తరాఫ్రికా యుద్ధరంగమునందు విమానదళంలో కర్నలుగా పనిచేయుచున్నారు. వారచట ఒక విమానంక్రింద కూర్చొని యుద్ధవ్యూహంగూర్చి ఆలోచించుచున్నారు.

మహాత్మునినవజీవన్ ముద్రణాలయము

స్వాధీనము చేసికొన మేనేజరు నిరాకరించెను

అహమ్మదాబాదు, మే 27 :

1942 సం॥ ఆగస్టులో వశపరుచుకొనబడిన గాంధిమహాత్ముని నవజీవన ముద్రణాలయమును తిరిగియిచ్చివేయ జిల్లా మేజిస్ట్రేటు సూచన గానించెననీన్నీ, ప్రభుత్వమువారు తీసికొనిపోయిన ముఖ్యభాగములను తిరిగి యిచ్చివేయువరకు ముద్రణాలయమును స్వాధీనపరుచుకొన మేనేజరు నిరాకరించెననీన్నీ, తెలియుచున్నది.

(అ. ప్రె)

పంజాబు ప్రధానిపై ముస్లింలీగు చర్య

సభ్యత్వం రద్దుచేయబడినది

లాహోరు, మే 27: "మాలిక్ ఖిజర్ హయత్‌ఖాన్ తివానా గారిని, అఖిల ఇండియా ముస్లింలీగు సభనుండి వెంటనే వెళ్లగొట్టుటకు నిశ్చయించడమైనది. అతని సభ్యత్వాన్ని రద్దుచేశాం. అ. ఇం. ముస్లింలీగు కార్యవర్గంవారు, అతనిపై ఆంక్షను తిరిగి రద్దుచేసేవరకూ అతనిని మరల ముస్లింలీగులో చేర్చుకోరాదు."

అ. ఇం. ముస్లింలీగు యొక్క క్రమశిక్షణ సంఘంవారు నేడు, పంజాబు ప్రధానియగు మాలిక్ ఖిజర్ హయత్ ఖాన్ తివానాగారి విషయమును చర్చించి పై విధముగ ప్రకటన కావించారు.

తనపై గానింపబడిన ఆరోపణలగురించి తా నడిగిన వివరముల తెలియచేయకయే, చర్య గైకొన దలపెట్టడం అశాస్త్రీయమని పంజాబు ప్రధాని, అంతకు పూర్వం ముస్లింలీగు కార్యదర్శికి తంతివార్తాద్వారా ఆక్షేపించారు. దానికి సమాధానం ఇచ్చినట్లు లేదు.

పంజాబు ప్రధానిపై ఆంక్షను ప్రకటిస్తూ ముస్లింలీగు "కమిటీ ఆఫ్ ఏక్షను" వారు గానించిన దీర్ఘమగు ప్రకటనలో ఈ క్రిందివిధంగా తెల్పుచున్నారు:

"జిన్నాగారితో సంప్రదింపులు భగ్నమైన వెంటనే మాలిక్ ఖిజర్‌హయత్ ఖానుగారు ఒక ప్రకటన కావించారు. అందు అతడు వెల్లడించిన హంగాలు ముస్లింలీగు యొక్క మూలసూత్రాలకే విరుద్ధంగా వున్నాయి. ఆ విషయమై సంజాయిషీ ఇవ్వవలసినదని కమిటీవారు మాలిక్‌సాహెబును కోరారు. కాని అతడా ప్రశ్నలకు సమాధాన మివ్వకుండా, సికందరు జిన్నా ఒడంబడికను గురించి లీగు కార్యకర్తలవైఖరి ఏమని ప్రశ్నించారు. దానికిని, ఈ వ్యవహారానికీ ఏవిధమగు సంబంధములేదనీ, కమిటీవారి ప్రశ్నలకు సూటిగా సమాధానం యివ్వవలసిందనీ మరల కోరితిమి. కాని మాలిక్‌గారిసారి కూడా సమాధాన మివ్వక, వెనుకటి ప్రశ్నకే తిరిగి అడుగుచూ, తాను సదరు ఒడంబడిక నుల్లంఘించితినని కమిటీవారు తలచితే, ఏ విషయంలో తాను నేరం చేసినట్లు భావించుచున్నదీ తెలియచేయవలసినదని కమిటీవారిని అడిగారు. అంతేగాని మొదటి కమిటీవారు వెలిపిన ఆరోపణలకు సంజాయిషీ ఇవ్వలేదు.

కమిటీవారిపుడు అన్ని విషయాలూ జాగ్రత్తగా పరిశీలించి ఈ క్రింది నిర్ణయాలను వెలువరుచున్నారు. సికందర్ జిన్నాఒడంబడిక అనేది అసలు యెక్కడా లేనేలేదు. 1937 లో పంజాబు ప్రధాని సికందర్ హయత్‌ఖాన్ జిన్నాగారితో మాట్లాడి కొన్నిపనులు చేయడానికి అంగీకరించారు. అవి యూనియనిస్టు పార్టీలోని ముహమ్మదీయ సభ్యులను ముస్లింలీగు సభ్యులుగచేసి ముస్లింలీగువారు విధించు క్రమశిక్షణకు బద్ధులై యుండునట్లు చేయడం- దానికి ప్రత్యామ్నాయంగా, జిన్నాగారు ఏమిగాని చేయుటకు ఒప్పందల అయినట్లెక్కడా లేదు. అందుచేత సికందర్-జిన్నాగార్లకు "ఒడంబడిక" అనేదియెక్కడ జరుగనే లేదు.

4 వ పేజీ చూడుడు

పసిఫిక్‌లో మిత్రసేనల కొత్తదండయాత్ర

బియాక్‌దీవిపై అమెరికన్‌సేనల ముట్టడి : విమానాశ్రయాలపైకి పురోగమనం

న్యూయార్కు, మే, 28:

పాలెన్ ద్వీపసముదాయానికి చెందిన బియాక్‌దీవిపై అమెరికన్ సేనలు దండయాత్ర ప్రారంభించినవి. ఈ ద్వీప సముదాయానికి ఫిలిప్పీన్ దీవులకూ మధ్యదూరం 900 మైళ్లుకూడా లేదు.

జనరల్ మెక్ ఆర్థర్ ఈరోజు ఇలా ప్రకటించాడు: "ఫిలిప్పీన్ దీవులలోను, డచ్చి ఈస్టు ఇండీస్ దీవులలోనూ వున్న కీలకస్థానాలపైకి మనసేనలు పురోగమనం సాగించడానికి తగిన ఆశ్రయాలు లభ్యమైనవి. యుద్ధవ్యూహాత్మకంగా చూసినట్లయితే, న్యూగినీయుద్ధం ఇంతటితో ముగింపుకువచ్చినట్లుగానే భావించవచ్చు."

పైనికదళాలు బియాక్‌దీవిపై దిగకపూర్వం, అమెరికన్ నౌకలు శత్రుస్థావరాలపై ఫిరంగికాల్పులు సాగించినవి. జపాన్‌వారుకూడా మోర్టార్ కాల్పులను, ఇతరఫిరంగి కాల్పులను విస్తారంగానే సాగించారు.

మిక్లెట్రీ పరిసరాలలో జపాన్ సేనల ఎదురుదాడులుతరిమివేయబడినవి. బియాక్ దీవిలోని మూడు విమానాశ్రయాలపైకి పురోగమిస్తున్న అమెరికనుసేనలు భయంకరమైన ప్రతిఘటనఎదుర్కొంటున్నవి. అమెరికను తేలికనౌకలు కొద్దిగా నష్టపడ్డవి.

రోమ్‌దిశగా పురోగమనం

మరికొన్ని పట్టణాల ఆక్రమణ

లండన్, మే 27. ఇటలీ రంగంలో తూర్పుదిశన మిత్రసేనలు వెల్లెట్రీ పట్టణానికి పక్కవాటుగా పురోగమిస్తున్నవని ఫ్రాన్సులోని లాజిర్స్ రేడియో ప్రకటిస్తున్నది. మిగతా మిత్రసేనలు రోమ్ రస్తాపైగా పురోగమిస్తున్నవనీ, రాకపోక సౌకర్యాలకు కూడలి అయిన ఈ పట్టణానికి ప్రమాదం హెచ్చుతున్నదనికూడా ఇదే రేడియోప్రకటనద్వారా తెలుస్తున్నది.

"కాంగ్రెస్ జపానుకు ప్రతికూలమే"

మాంచెస్టర్ గార్డియన్‌లో సెన్‌గారి ప్రకటన

లండను, మే 27:

డి. ఎం. సెన్‌గారు కేంబ్రిడ్జిలోని ట్రినిటీ కాలేజీనుంచి మాంచెస్టరుగార్డియను పత్రికకు ఒకప్రకటన పంపించారు. ఇది కూడ్మను ప్రకటనకు సమాధానం. సెనుగారి ప్రకటనలోని ముఖ్య విషయాలు: "భారతదేశ సింహద్వారాలను జపానువారికి తెరిచి వుంచాలని కాంగ్రెసు సంస్థ, గాంధి ప్రయత్నించడం జరిగిందని ఆరోపించడం వాస్తవ పరిస్థితిని అవగాహన చేసుకోకపోవడమే. గను దేశానికి ఏర్పడిన ప్రమాదపరిస్థితిని తమనించారు. కాబట్టే కాంగ్రెసువారు సామ్రాజ్యయుద్ధాన్ని ప్రజాయుద్ధంగా మార్చదలిచారు. బ్రిటిషు సర్వసేనాని కింద పనిచేయడానికి వైతం వారు ఇష్టపడ్డారు. ఇంతకు సిద్ధపడిన భారతీయులకు వైస్రాయి కార్యవర్గం మాత్రం లభ్యమైంది ఈ కార్యవర్గ సభ్యులది కేవలం సలహా ఇవ్వగల హోదామాత్రమే భారతరాజకీయ ప్రతిష్టంభనను పరిష్కరించే ఉద్దేశం ప్రభుత్వానికి వుంటే, నిర్బంధితులైన నాయకులు సమాలోచనలు జరిపేటట్టు చూడడానికి ఇది ఉత్తమసమయం. ఇటీవల ఎమెరీచేసిన ప్రకటనను బట్టిచూస్తే, ఇది కేవలం నిరాశగా కనిపిస్తుదివి."

సురేష్‌వైద్యా విడుదల

వారంరోజుల విశ్రాంతి తీసుకుంటారట

లండను, మే 27:

భారతీయ జర్నలిస్టు సురేషువైద్యాగారు బ్రిటిషుసైన్యంనుంచి విడుదలచేయబడినారు. వారు తమభావికార్యక్రమాన్ని గురించి తెలియజేయడానికినిరాకరించారు. బార్డన్‌కోర్టువద్ద వీరినివాసం. "ఒకవారం లోజులపాటు విశ్రాంతికై వెళ్లుతున్నాను" అని తెలియజేశారు.

బెంగాలు క్షుధార్తులు

కలకత్తా, మే 27:

కలకత్తాలోని ఆస్పత్రులలో మే 25 తేదీన 39 మంది దిక్కులేని క్షుధార్తులు చేర్చుకోబడిరి.

27 మంది ఆస్పత్రినుండి పంపివేయబడిరి.

నిన్న 28 మంది అనాథులు ఆస్పత్రిలో చేర్చబడిరి 5 గురు మరణించిరి,4గురు ఆస్పత్రినుండి విడుదల చేయబడిరి.

కాశీ కాంగ్రెసు ప్రముఖురాలి మరణము

కాశీ, మే 27:—

కాశీ కాంగ్రెసు ప్రముఖురాలును, కేంద్ర భారతశాసన సభ్యుడగు ఖేడనలాల్‌గారి అక్కయగునగు శ్రీమతి బి. ఆగావతి దేవి నిన్న మరణించెను. ఆమె వయస్సు 63. చాల కాలము నుండియు జబ్బుగా నుండెను. (అ. ప్రె)

ఆంధ్రమహాసభ వర్కింగ్ కమిటీ సభ

బెజవాడ, మే 28:

ఆంధ్రమహాసభ వర్కింగ్ కమిటీ పుష్కరాలసభ రాజమహేంద్రవరంలో జూన్ 11 వ తేదీన సమావేశం కానున్నది. జూన్ 9 వ తేదీన సభాధ్యక్షులు సర్. విజయగారు కలకత్తానుండి వస్తారు. స్వ. వి.

పెల్లెట్రీ పట్టణానికి దక్షిణ, వైరుతిదిశలగా మిత్రసేనలు భీకరంగా పోరాడి మరికొంత భూభాగాన్ని వశపరుచుకున్నవని రోమ్‌రేడియో ఈ రాత్రి ప్రకటించింది.

వెల్లెట్రీ, వాల్మంటోన్ పట్టణాలు రోమ్‌నగరానికి దక్షిణంగావున్న కెస్సెల్‌రింగ్ రక్షణశ్రేణిలోని రెండు కీలక స్థానాలు.

మిత్రరాజ్య కవచ అగ్రదళాలు క్రమేణ ఈ రెండు పట్టణాలను సమీపిస్తున్నట్లు యుద్ధరంగంనుంచి ఇటలీలోని మిత్రకార్యాలయానికి వచ్చిన కొత్త వార్తలు తెలియజేస్తున్నవి.

మిత్రసేనలు సెజ్జీ అనే పట్టణాన్ని ఆక్రమించుకున్నవి. ఈ పట్టణం లిట్టోరియాకు 10 మైళ్లు తూర్పుగా వున్నది. దాని పతనంవల్ల జర్మన్ సేనలు పాంపైన్ అడుసుభూములకు వెనుకగావున్న కొండలపైకి మరికొంత తిరోగమనం సాగించవలసివచ్చింది. యుద్ధరంగ విస్తీర్ణం త్సిన కొద్దీ మార్షల్ కెస్సెల్‌రింగ్ చెల్లాచెదరై తిరోగమిస్తున్న తన సేనలను ఒక క్రమపద్ధతిలో పెట్టుకోడానికియత్నిస్తున్నాడు. రోమ్‌నగరానికి దక్షిణంగావున్న కెస్సెల్‌రింగు సేనలపై మిత్రరాజ్యాల అష్టమ, పంచమ సైన్యాలు బ్రహ్మాండమైనవొత్తిడి సాగిస్తున్నట్లు రాయిటరు ప్రత్యేక విలేఖరి తెలియజేస్తున్నాడు. ఉత్తరదిశన బీచ్‌హెడ్ వద్ద కోరోపై దెబ్బతీసిన మిత్రసేనలు, లిరీలోయనుండా అష్టమ సైన్యదళాలు విజృంభించి పురోగమిస్తున్నవి. రోమ్‌కు ఉత్తరదిశగావున్న 92 వ జర్మనుదళభాగాలు కొన్ని ఈ యుద్ధరంగానికివచ్చి మిత్రపురోగమనాన్ని ప్రతిఘటిస్తున్నవి. అదనపు సేనలను ప్రయోగించినా జర్మనులు తిరోగమించక తప్పనంలేదు.

బీచ్‌హెడ్ ప్రాంతంలో పంచమసైన్యం ఇప్పటికి 12 మైళ్ల వరకు చొచ్చుకుపోయింది. గస్తీదళాలు ఆర్టీనాపట్టణ పరిసరాలలోకి చేరగలిగినవి. అర్ధచంద్రాకారంగావున్న యుద్ధరంగం ఇప్పుడు ఆర్టీనా, సెజ్జీ, ప్రివెర్నోలపైగా ఆర్కుకు ఈశాన్య పరిసరాలవరకు 56 మైళ్లు పొడుగున విస్తరించి వున్నది. రోమ్‌నగరానికి పోయే రస్తాలో 30 మైళ్లు ప్రస్తుతం జర్మన్ సేనల ఆధీనంలోనే వున్నది. శాన్‌జియొవానీ, పాస్టైనా పట్టణాలను పట్టుకున్న ఫ్రెంచి సేనలను ప్రతిఘటించడానికి ఏడ్రియాటిక్ తీరంలోని జర్మన్ సేనలను మరల్చడమైనది.

మిత్రశ్రేణుల వామపార్శ్వంలోని శత్రుసేనలు కాదాస్టెల్లో ప్రాంతంలో కొత్త స్థానాలను ఆక్రమిస్తున్నవి.

స్పైరెన్సా, వాల్ మాంటోన్ల మధ్య జర్మనులు గురువారంనాడు భయంకరమైన ఫిరంగికాల్పులు సాగించారు బీచ్‌హెడ్ వద్ద మిత్రసేనలు నిన్న ఉదయంవరకు 2,700 మంది శత్రుసైనికులను ఖైదీలుగా పట్టుకున్నవి. శాన్‌జియొవాని, పాస్టైనా పట్టణాలు మిత్రసేనలవశం కావడం కెస్సెల్‌రింగ్ రక్షకులకు పెద్దదెబ్బ అనే అంగీకరించాలి. మిత్రసేనలు అమసెనోనదిని దాటి కాస్టెల్లా వాలెంటినో పట్టణాన్ని నిన్న ఉదయంచేరినవి.

వెల్లాచెదరైన తన సేనలను ఒక కట్టుబాటుకిందికితీసుకురావాలని కెస్సెల్‌రింగ్ విశ్వప్రయత్నం చేస్తున్నాడు.

పాస్టైనాపట్టణం పిలోకు 4 మైళ్లుపశ్చిమంగా వున్నది. ఆర్టెనాపట్టణం వాల్మంటోనకు రెండున్నరమైళ్లు దక్షిణంగావున్నది. కొరికి ఆగ్నేయంగా వున్న మాంటి ఆర్టెట్టినో మిత్రసేనల వశమైంది.

తూర్పుతీరప్రాంతంలో మిత్రసేనలు పెస్కీల్లీ, మాంటీకియారో, రొకసికాల నుంచి శత్రువును తరిమివేసినవి. పంచమ సైన్యం శాన్‌జియొవాని, పాస్టైనా, మాంటీకోటండోలను పట్టుకున్నవి.

'జిన్నాతో ఇకకుదరదు'

గాంధిజీకి సర్ సి. ఆర్. రెడ్డిగారి హితవు!

'స్వతంత్రంగా క్రిప్స్‌ప్రతిపాదనలను అంగీకరించండి'

చిత్తూరు, మే 26:

జిన్నాతో ఇక ప్రయత్నిలేకుండా, కాంగ్రెస్‌వారు గవర్నమెంటుతో రాజీపడి క్రిప్స్ ప్రతిపాదనలను స్వీకరించడం ప్రస్తుత కర్తవ్యమని సర్ సి. ఆర్. రెడ్డిగారు ఒక ప్రకటనలో తెలియజేస్తున్నారు. రాజగోపాలాచారిగారు విధించిన తావున గాంధిజీకి విజయం ప్రాప్తించే ఆశలేదుగనక జిన్నాతో నిమిత్తంలేకుండా తక్షణం ప్రభుత్వంతో గాంధిజీ సమాధానపడడమే మంచిదని రెడ్డిగారి హితవు. గాంధి, జిన్నాలు ఒకరొకరు తప్పించి ప్రవర్తించవలను. ప్రభుత్వంతో ఒడంబడికకు పూర్వం అంతర్గత సమాధానం తదనంతరాలనే ప్రాతిపదికను వదలివేయవలెనని రెడ్డిగారు సూచిస్తున్నారు. స్వాతంత్ర్యానంతరవరస ప్రధాన సమస్యల పరిష్కారం అవిపుంటడానికి జిన్నా అంగీకరించకపోతే నలుగురు కలసి ప్రభుత్వం ఏర్పరచడం రెడ్డిగారి అభిప్రాయంగా కానిపని.

హోమ్యో పతిక్
మండలు
భారత్ హోమ్యో ఫార్మశీ
పోస్టు బాక్సు - 88. లక్నో.

నోటీసు

డిపార్టుమెంట్ ఆఫ్ యిండస్ట్రీస్ అండ్ కామర్స్

1943 మద్రాసు సిలబ్రిటీస్ లోలు ఆర్డరు క్లాజు 3 (VII) క్రింద నోటీసు.

కొల్లెగల్, గవర్నమెంట్ సెంట్రల్

సిల్కు డిపోలోనున్న క్రిముకీటకాలు 3-6-44 తేదీనాడును దరిమిలా రోజులలోను పగలు 12 గం॥ లకు ప్రారంభించి, బహిరంగ వేలములో అమ్మబడును. వేలము షరతులు అమ్మకమునకు నొరకు ముడిపట్టు మొత్తము, కొల్లెగల్ సెరికల్చరల్ యెక్సు ఫర్టుగారినుండి తెలిసికొనవచ్చును.

A. KHALEELI, Controller.
(Director of Industries & Commerce) Madras.

ఉచిత సలహా

పండిత ఇ. ఎస్. గోపన్

ఎల్లవిధములైన దీర్ఘవ్యాధులకు చికిత్సచేయుదురు.

గోపన్ తాయసిద్ధి మకరధ్వజము

బలము, ధాతుపుష్టి సజీవత్వమునకు వుపయోగించుడు.

టమిల్ నాడు ఆయుర్వేదిక్ ఫార్మసీ, లిమిటెడ్.

తపాలపెట్టె 278,
ఎగ్మూరు : : మద్రాసు.

ముఖ్య గమనింపు

ఆనందసుధ:- బలహీనతకు, అందువలన కలిగిన సమస్తవ్యాధులకు 8 బా॥ రు. 2/8
సుఖాకస్తూరివటి:- అజీర్తము, జ్వరము మొ॥ వ్యాధులకు 50మా॥ అ. 8
ఆరోగ్యసుధ:- సమస్త మహావ్యాధులకు 60 మా॥ రు. 4
శ్రీసుధ:- స్త్రీల సమస్తవ్యాధులకు 60 మా॥ రు. 3
భృంగామలకతైలం:- సమస్తశిరోవ్యాధులకు 4 బా॥ రు. 1
మాడ్‌ఫలరసాయనం:- సమస్త పైత్యవ్యాధులకు 4 బా॥ రు. 1

పై మందులు అందరికిని విరివిగా సప్లయిచేయబడును. మా వద్ద ఇంకను 250 రకముల మందులు కలవు

డా॥ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి&సన్సు
రాజమండ్రి (M. S. M. Ry.)

గొప్పరకం గడియారాలు

జూయల్ అండ్ ఎవర్ విత్తింగు స్విస్ తయారీలు. వేళ జరిగా దూరుము, 3 సంగతులు గ్యారంటీ. క్రోమియంకేసు. సుందరమైన లేత నలుపదరము చేతిగడియారము రూ. 14-8. నేలురకము రూ 16-8. స్త్రీలపైపట్టి రూ 18. రోల్డు గోల్డు రూ 22. కెల్టాఇయ్యల్ రూ 25. నేలురకం రూ 30. రోల్డుగోల్డు 10సం॥ రూ 35. నేలురకం రూ 38. పోస్టేజి అ.10 వేరు. ఏ 2 గడియారాలకైనగడువిచ్చి. స్టాకులోవుంటేనేగాక పంపబడును.

H, DAVID & Co,
(A, M,) Post Box No, 11424,
Calcutta,

బిడ్డలకు వచ్చు కడుపునొప్పి, మలబద్ధకము, అజీర్తి, కడుపుబ్బరము, వాంతులు మొదలైన వ్యాధులను నివారణచేయును. ఆరోగ్యమైన బిడ్డలకు యిచ్చిన, పైవ్యాధులను రానివ్వక కాపాడును.

THE EASTERN DRUG CO.,
Masulipatam.

ఏడిదపంట కాలువ

ప్రభుత్వపు టుత్తరువులు రానందున రైతుల ఆదుర్దా

శ్రీ దోనేపూడి సూర్యారావుగారి రిట్లు వ్రాయుచున్నారు:—

యేడిద గ్రామములో 500 ఎకరములు మెరకభూమి ప్రస్తుతము పల్లపు సాగుపొలాలయినవి యున్నది. కాని రైతులు సరియైన నీటిపారకర్యాలు లేక సాగుచేయలేక పోవుచున్నారు. మండపేట కాలువ నుండి 8/6 మైలువద్ద ప్రారంభమై యేడిద వచ్చే పంటకాలువ క్రింద సాగుచేయవచ్చును. ఆ పంటకాలువ ప్రారంభమైన చోట తూము, యిప్పుడు అదనముగా సాగుచేయభూమికి నీరు సప్లయి చేయలేదనే సమస్యలేనే లేదు. కారణం దానికి తోడు మరియొక సప్లిమెంటరీతూమువున్నది. ప్రస్తుతము ఆ తూము కట్టివేయబడియున్నది. ఆ తూము తెరచినయెడల నీరు పుష్కలముగా సప్లయి అవుతుంది. దీనిని గురించి పైఅయిదువందల ఎకరాలు కలిగిన రైతులు అధికారోత్పత్తి కార్యక్రమము నాధారముగానైని, పంట నెక్కువ పండించాలనే వుద్దేశముతో ది 25-8-43 వ తేదీని పట్టిసవర్కు డిపార్టుమెంటుకు, రెవెన్యూ డిపార్టుమెంటుకు మహజర్లు పంపుచున్నారు. దానిమీద భవశేశ్వరం సూపరింటెండింగు యింజనీరుగారు నిజపరిస్థితులను భవశేశ్వరం యిస్టరన్ డివిజన్ యెక్సిక్యూటివు ఇంజనీరుగారి ద్వారా యంక్వైరీ చేయించి దానిమీద ఒకరిపోర్టు వ్రాస్తూ యీ క్రిందివిధముగా తెలియజేసారు.

మండపేట కాలువ 8/6 మైలునుండి ప్రారంభమైన యేడిదపంటకాలువపై 0/7 వద్దనున్న పాత సావరం బోదెను, అదనపు భూమిని సాగుచేయుటకు లాయకీగా తాగు చేయించి పెంచిన సరిపోతుందనియు, ప్రస్తుతం ఆబోదె క్రింద 33 ఎకరాలు సాగవుతూందని, పెంచవలసిన పిల్లకాలువను ఆయకట్టు ప్లానులో వుదహరించిన ఎ. బి సి. డి. అండ్ యఫ్. ప్రకారం చేయవచ్చునియు, మొత్తము అయిదువందల ఎకరాలపైగా సాగు అవుతుందనిన్నీ, కొత్తగ త్రవ్వబడే కాల్వ పొడుగు 1 మై. 5 ఫర్లాంగు లవుతుందనియు, మొత్తం 2 ఎ 60 సెంట్ల భూమి ని రైతులనుండి కాలువ త్రవ్వుకు తీసుకొనవలసి వుంటుందనీ, కాలువ కయ్యే ఖర్చులలో 2/3 వంతు రైతులు పెట్టుకుంటామని మహజరులో తెలిపారు కాబట్టిన్నీ, మొత్తము కాలువ త్రవ్వుకు రూ. 1040రు లు అవుతుందనీ, కాలువమీదపెట్టిన పెట్టుబడిపై 17% ప్రభుత్వానికి లాభముంటుందని అంచనా వేసి, అధికారోత్పత్తి స్కీముక్రింద కాలువను త్రవ్వుటకు ప్రభుత్వానికి 26-10-43 తేదీని సిఫార్సుచేస్తూ యిదే విషయాన్ని తూర్పు గోదావరిజిల్లా కలెక్టరుకుకూడ తెలియపర్చారు. కలెక్టరుగారు కూడ స్కీముకు అనుకూలంగా వ్రాశారు. దానిమీద రైతులు ది 29-1-44 వ తేదీని చీఫ్ యింజినీరుకు ఈ విషయాన్ని దళపరచస్తూ తిరిగి మరియొక మహజరు పంపగా స్కీమునుగురించి ఆలోచించుతున్నామని జవాబిస్తూ జిల్లాకలెక్టరుకు కాలువను త్రవ్వించుటకు కావలసిన భూమిని స్వాధీనపర్చుకొనుటకు అవకాశములు కలుగజేయమని తెలియజేసారు. దానిపై జిల్లాకలెక్టరు ప్రస్తుత పరిస్థితులను బట్టి భూమికి ధరలు యి 1 కి 3000 రూపాయలు ఖరీదు యివ్వాలని చీఫ్ యింజనీరుకు తెలిపారు. దానిమీద చీఫ్ యింజనీరు రెవన్యూబోర్డుకు తెలియజేస్తూ జిల్లా కలెక్టరుకు యి 1 కి 3000 రూపాయలు చొప్పున రైతులకిచ్చుటకు ప్రభుత్వం ప్రాధాన్యత ఒప్పదనియు, ప్రభుత్వం యి 1 కి నయ్యిరూపాయలు (1000 రూపాయలు) కు మించి యివ్వదనియు, నయ్యిరూపాయలకు మించిన మొత్తమైనా రైతులు భరించవలసి యుంటుందనియు, పూర్వం రైతులు కాలువ ఖర్చులో 2/3 వంతులు భరించుతామన్నట్లుగా భరించవలసిన పనిలేదనియు, ఆవశ్యకమైన కాలువను వెంటనే త్రవ్వించుట పనిదనియు, పై విధంగా ఖర్చు భరించుటలో రైతుల అంగీకారాన్ని వెంటనే 5-4-44 వ తేదీలోపు తెలియజేయాలని వ్రాశారు. అందుపై జిల్లా కలెక్టరు రెవన్యూశాఖద్వారా యింజనీరు తెలియపర్చిన మరకులను రైతులకు తెలియపర్చి వారి అంగీకారాన్ని చీఫ్ యింజనీరుకు పంపారు.

కాని యీ నాటి వరకు కాలువను త్రవ్వుటకు ప్రభుత్వము వద్దనుండి సాంతము అర్థరాకపోవుట శోచనీయము. ఒకవారం గోలలలో శాంక్షన్ అర్థరాకపోతేను, వెంటనే కాలువత్రవ్వు మొదలెట్టకపోయినా రైతులు చాలా నష్టపడతారు. ప్రస్తుతము దేశములోవున్న కరువు సమస్యను పరిష్కరించుటలోను, జపానువారు మాత్ర వెనుకొని దేశాన్ని రక్షించు పైనిపుల కాహారపదార్థములు సప్లయి చేయు విషయములో ఎంతో ఉత్సాహకారిగానుండు అధికారోత్పత్తి కార్యక్రమానికి ఎంతో నష్టం. యీ క్రొత్తగా సాగయ్యేభూమిలో కనీసం 1000 వేల బస్తాల ధాన్యం పండుతుంది. యిప్పటికప్పుడే భూమిని సాగుచేయుటకు రైతులసేక విధాల సిద్ధపడ్డారు. అధికారోత్పత్తి కార్యక్రమానికి రైతులు యీ విధంగా ముందుకు వస్తూంటే వారి వుత్సాహాన్ని అభివృద్ధి చేయాలి.

కాన ప్రభుత్వంవారు యీ స్కీమును వెంటనే అమలు పర్చవలెను. అమలు పరచని యెడల రైతులు నష్టపడుటయే గాక అధికారోత్పత్తి కార్యక్రమము కుంటవడి దేశ రక్షణకు దెబ్బ తగులుతుంది. రైతులు నిరుత్సాహ పడతారు.

ఉద్యోగశాఖల పునర్నిర్మాణము

ప్రత్యేకాధికారి నియామకము

(స్వకీయవిలేఖిని)

న్యూఢిల్లీ, మే 28:

ఉద్యోగశాఖల పునర్నిర్మాణమును గూర్చి విచారించుటకు మాజీ పాట్నా హైకోర్టు న్యాయమూర్తియగు ఏఫ్. జి. కౌలెండ్సు ఐ. సి. ఎస్. ఇండియా ప్రభుత్వ హోం డిపార్టుమెంటులో స్పెషల్ డ్యూటీపై నియమింపబడినని అధికార రీత్యా ప్రకటన వెలువడినది. కౌలెండ్సుగారి విచారణ 1935 సం॥ పు ఇండియా ప్రభుత్వ శాసనమునకు సంబంధించిన శ్వేతపత్రములోను, జాయింటు పార్లమెంటరీ కమిటీ నివేదికలోను సూచింపబడిన సామాన్య విచారణకు ఉపక్రమణికగా నుండునో లేక యుద్ధానంతర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ శాఖల పునర్నిర్మాణమునకు సంబంధించి యుండునో యింకను తెలియలేదు. శ్వేతపత్రము సూచించిన విచారణ 1942 సం॥ లోనే జరుగవలసి యుండెను. జాయింటు పార్లమెంటరీ కమిటీవారు ఈ సూచనను ఆమోదించిరి. ఐనను రాష్ట్రీయ స్వపరిపాలనమునకును అఖిలభారత సర్వీసులకును పొత్తు కుదురక పోవుటచే అఖిలభారత సర్వీసులను రాష్ట్రీయావసరముల నాధారము చేసికొని నిర్మింపవలెనను వాదములో చాల సత్యము కలదని అంగీకరించిరి. పరిపాలనకు సంబంధించిన విషయములలో నైపుణ్యముగల ఒక చిన్న కమిటీ విచారణ గావింపవలెనని గూడ జాయింటు పార్లమెంటరీ కమిటీవారు సూచించిరి. ఈ సూచనను ఇండియాప్రభుత్వశాసనము త్రోసి రాజుచేసి పార్లమెంటువారు మరియొక విధముగా నిర్ణయించు వరకు అఖిలభారత సర్వీసులకు ఇండియా మంత్రియే రిక్రూటు చేయవలెనని విధించెను. ఇప్పుడు జరుగుచున్న యుద్ధసమయ, యుద్ధానంతరపునర్నిర్మాణములవల్ల అ. భా. సర్వీసులని పిలువబడు సర్వీసులను బలపరుచుట మాత్రమేగాక, కొన్ని రకముల రాష్ట్రీయ సర్వీసులను యావద్భారత దేశావసరముల ననుసరించి పునర్నిర్మించు టెంత అవసరమో స్పష్టమైనది. ఇందుకు ఫెడరల్ ప్రభుత్వములను ఆస్ట్రేలియాను, అమెరికా సం॥ రా॥ ములను ఉదాహరణగా చూపుచున్నారు. ఈ రెండు దేశములలోను కేంద్రప్రభుత్వము యెక్కువ అధికారములను గైకొనుచున్నది. ముఖ్యముగా యుద్ధానంతర పునర్నిర్మాణ విషయమున ఎక్కువ అధికారముల గైకొనుచున్నది.

అదిగాక ఇండియా ప్రభుత్వశాఖలలో ఉద్యోగీయులు విపరీతముగా పెరిగిపోయినారు. దేశరక్షణ దళములనుండి పంపివేయబడువారికి యేర్పాట్లు చేయు టెంత అవసరమో, ఈ ఉద్యోగశాఖలను పునర్నిర్మించుటగూడ అంత అవసరమగుచున్నది. ఇట్టియేర్పాట్లుచేయనియెడల చదువుకొన్నవారును కొంతశిక్షణపొంది సుఖముగా జీవించుచున్నవారును చాలమంది నిరుద్యోగులై యుద్ధానంతర భారతదేశాభివృద్ధికి ఆటంకముగా నుందురు. ప్రభుత్వమువారు ఈ సమస్యలను పరిష్కరింప గలుగుటకు విషయజాలమును, ప్లానును తయారుచేయ రౌంలెండ్సుగారు నియమింపబడిరని ఊహించుచున్నారు.

కలకత్తా వీధుల్లో వంద రూపాయి నోట్లు

కలకత్తా, మే 26 :

కొన్ని వంద రూపాయల నోట్లు కలకత్తాయందొక వీధిలో నిన్న పడియుండగా వాటిని అంగళ్లవారు, బాటసార్లు ఎత్తుకొనిరి. తరువాత వాటిని పోలీసులు లెక్కింపగా 33 వంద రూపాయల నోట్లు తేలెను. ఒక వ్యక్తి రూ 5500 మొత్తమును బ్యాంకులో కట్టేందుకు తీసుకొని వెళ్లి అక్కడచేరిన తరువాత 34 నోట్లుమాయమైయుండ నటుతరువాత ఆ వ్యక్తి పోలీసులకు తెలియజేశాడు. ఈ విషయమై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (అ. ప్రె)

పెట్రోలు పీపాలు బెంద్లవలె ఎగిరినవి!

బెంగాలులో ఇటీవల తుపానుకొట్టినప్పుడు

కలకత్తా, మే 27 :

బెంగాల్‌లో ఒక విమానాశ్రయ ప్రాంతంలో ఇటీవల తుపానుకొట్టినప్పుడు అనేక విచిత్రమైన సంఘటనలు జరిగినవి. అవి :

లిబరేటర్ విమానం ఒకరెక్క మీదికి లేచిపోయింది.

మోటార్ లారీ అమాంతం ఎగిరిపోయి 20 అడుగుల దూరంలో వున్న బాంబర్‌తో ఢీకొన్నది.

మస్టరు వైమానికులపై పిడుగుపడింది. వీరిలో ఒకడు టెలిఫోను ఆపరేటర్. ఇతడు కుర్చీలోనుంచి ఎగిరి దూరంగా పడిపోయాడు. ఈ ముగ్గిరిలో ఎవరికీ తీవ్రమైన గాయాలు తగలలేదు.

పెద్దపెద్ద పెట్రోల్ పీపాలు గాలిలో బెంద్లు ఎగిరినట్లు ఎగిరినవి.

పెదురు కర్రలతో కట్టిన ఇళ్లకప్పులు ఎగిరిపోయినవి. మూడు ఇళ్లు నామరూపాలు లేకుండానే పోయినవి.

విద్యుద్దీపాలు ఆరిపోయినవి. వర్షం ఇంచుమించు అడ్డంగా, బల్లపరుపుగా కురిసింది.

150 కోడిపెట్టలున్న బుట్టలు గాలిలో అటూ, ఇటూ గంతులు వేసినవి. బుట్టలలో వున్న కోడిపెట్టలు ఎటో ఎగిరిపోయినవి. తుపాను 40 నిమిషాలసేపు మాత్రమె కొట్టింది.

రబ్బరు పంటకు ప్రభుత్వప్రోత్సాహం

ఢిల్లీ, మే 27:

నూరు పౌనల రబ్బరు తయారుచేసిన వారికి రూ 11-1-9 మొదలు రూ 33-5-3 వరకు పారితోషికంగా ఇండియా గవర్నమెంటువారు యివ్వనిశ్చయించిరి. 3 మాసాలలో పండింపబడిన రబ్బరు పంటను లెక్కచూచి ఆరేటుచొ॥ మూడు మాసాల కొకసారి యీనాం యివ్వబడును. రబ్బరు ధర ప్రస్తుతం రూ 77-5-0 ఉన్నది. ఈధరకు మించి పై జెప్పినరేటు చొ॥న కిమ్మకుయివ్వబడును. ఈ ఏర్పాటు 1944 సం॥ ఏప్రెలు 10 తేదీనుండి 1945 సం॥ జూను 30 తేదీవరకు అమలులో నుండును.

ఒక్కొక్క రబ్బరుతోట ఎంతరబ్బరు పండించగలదో ఒకస్థిరప్రమాణము నిర్ణయింపబడెను. ఆ ప్రమాణమునకంటె హెచ్చుగా ఎంతరబ్బరు పండించవలెనో సర్కారువారు నిర్ణయించారు. ఆహెచ్చు పంటను చూపిస్తేనే గాని యీ పారితోషికము గవర్నమెంటువారు యివ్వరు. ఈ 1944 సం॥ ఏప్రెలు 10 తేదీ మొదలు జూను 30 తేదీవరకు గడచెడి 3 నెలల గడువులో పండింపబడు రబ్బరుపంట విషయములో మాత్రము నూరు పౌనల రబ్బరుకు రూ 11-1-9 చొప్పున యీనాంగా హెచ్చు ధర యివ్వబడును. ఈ మూడుమాసాలకంటె అనంతర మూడు మాసాలలో పంట ఇంకా ఎక్కువ పండింపబడినట్లయితే సర్కారు యీనాంకూడా హెచ్చింపబడును.

చాలామంది రబ్బరు వర్తకులు యీ ఉత్తరువు అమలులోనికి రాకలవనే ఊహతో చాలా రబ్బరు సరకును నిల్వచేసి ఉంచారని తెలియుచున్నది. అట్టి నిల్వ సరకును గవర్నమెంటు రబ్బరు పర్చేజు ఆఫీసరుకు ఒప్పజెప్పవలెను.

మజ్లిస్ అహర్ సభ ఉపాధ్యక్షుని హత్య

విచారణ జరుపవలెనుకోర్కె

లాహోరు, మే 27 :

మజ్లిస్ అహర్ సంఘోపాధ్యక్షుడు నవాబ్ మహాలానా గుల్‌షేరు హత్యావిషయమై విచారించుటకు ప్రత్యేక శిబ్బందిని నియమింపవలెనని కోరుచు మజ్లిస్ అహర్ సభ కార్యదర్శి మౌలానా మజ్‌హరాగా అజ్మల్‌గారు పంజాబు ప్రధానికి ఒక తంతివార్త పంపియున్నాడు తంతివార్త ప్రతులు గవర్నరు జనరలుకు, పంజాబు గవర్నరుకునూడ పంపబడినవి. అ. ప్రె.

బొంబాయిలో ప్రొ. గోపాల్ బల ప్రదర్శనం

బొంబాయి, మే 25:

బొంబాయి మిత్రమ్ వ్యాయామ సంఘం యాజమాన్యమున మే 22 వ తేదీని ఆంధ్రుడగు ప్రొ. డి. ఆర్. గోపాల్‌గారు బలప్రదర్శన మొనర్చిరి. జా. పోనావాలా, యం. డి గారు అధ్యక్షత వహించిరి. అనేక పౌనుల బరువుగల వస్తువులను ఎత్తుట, యినుపగొలుసు త్రెంచుట, కండరముల నిగ్రహము మున్నగు విద్దలను ప్రదర్శించారు. తరువాత వారి శిష్యులు యోగాసనాల ప్రదర్శనం గావించారు. ప్రొ. గోపాల్ గారు ప్రస్తుతం భారత సంస్థానాలలో పర్యటనం చేస్తున్నారు.

రష్యన్ రంగంలో మార్పేమీ లేదు

కొన్నిచోట్ల విమాన యుద్ధాలు

మాస్కో, మే 27:

మే 27 వ తేదీన యుద్ధరంగంలో ఎన్నదగిన మార్పేమీలేదని సోవియెట్ ప్రకటన తెలియజేస్తున్నది. మే 26 వ తేదీన 36 శత్రువిమానాలు నష్టపడినవి. శుక్రవారంనాడు రష్యన్ టార్పెడోవిమానాలు శత్రు ట్రాన్స్‌పోర్టు జాకలపై దాడులు జరిపినవి. రెండు శత్రువిమానాలు పెద్దవి కీగాసింగుశాఖలో ఈ దాడులలో ముంచబడినవి.

మే 27 వ తేదీన శత్రువిమానాలు ఫిన్నిష్ సింధుశాఖలోని రష్యను స్థావరాలపై దాడులుజరప యత్నించినవి. రష్యను విమానాలు వాటిని ప్రతిఘటించినందున శత్రువిమానాలు బాంబులను సముద్రంలో జారవిచినవి.

బర్మారోడ్డుకు 25 మైళ్లలో చైనాసేన

చుంగింగు, మార్చి 26:

బర్మారోడ్డుకు 25 మైళ్లలోకి మార్షల్ చియాంగ్-కై-షేక్ సేనలు వచ్చేసినవని ఒక చైనామిలిటరీ అధికారి చెప్పినని రాయిటర్ ప్రత్యేకవిలేఖరివార్త. శాల్వీన్ నదికిఆవల చైనాసైన్యాలుపురోగమిస్తున్నది

బర్మాలోకి జపాను ముఖ్యరహదారులలో కీలకప్రదేశమైన టటాంగ్ ట్సూ అనే ప్రాంతాన్ని చైనాదళాలు ఆధీనం చేసుకున్నవి. టెంగ్‌చుంగ్ ఈశాన్యాన 29 మైళ్లలో దీని పురికి.

ముందున్నది పెద్దయుద్ధం

ప్రస్తుతం మిట్కోనాపద్ద జరిగే యుద్ధరంగానికి 50 మైళ్లదూరాన టెంగ్‌చుంగ్ పురికి. ఈ ప్రాంతంలోని జపాను రహదారులను వశపరచుకునేటందుకై పెద్దయుద్ధం జరుగవలసివున్నది. వర్షాల కారణంగా శాల్వీన్ రంగంలో, మిట్కినావద్ద మిలిటరీచర్యలు మందకొండిగా వున్నవని చైనా మిలిటరీ అధికారి రాయిటర్ విలేఖరికి తెలియజేశాడు. వర్షాలే గనక లేకుండా వుండివుంటే ఈ పాటికి మిట్కినా ఆధీనమై వుండేదని ఆతడు ప్రకటించాడు బర్మా-చైనా మార్గం మిత్రరాజ్య బలముల వశమయ్యేంతవరకు శాల్వీన్ రంగంలో చీనాదళములు మిలిటరీ చర్యలను సాగిస్తూనేవుంటవని ఆతడు విశ్వసిస్తున్నాడు.

వోట్జీదీవిపై మిత్రనౌకల కాల్పులు

ఒకమిత్రశౌక నష్టం

జెర్సీలు, మే 27 :

మార్షల్ ద్వీప సమూహానికి చెందిన వోట్జీ అనే దీవిపైనా, ఇతర దీవులపైనా మిత్రరాజ్య డిస్ట్రాయర్ నౌకలు రెండు మే 23 వ తేదీన ఫిరంగికాల్పులు జరిపినవని టోకియోలోని జర్మనుస్యూస్ ఏజెన్సీ ప్రతినిధి తెలియజేస్తున్నాడు. జపాన్ కోస్టా ఫిరంగులు ఎదురుకాల్పులు జరిపినవి. ఒక డిస్ట్రాయర్ తగులబడిపోయింది. మిత్రనౌకల కాల్పులవల్ల స్వల్పనష్టంమాత్రమే కలిగింది. ఈదీవులు జపానువారి చేతులలో వున్నవి.

క్యూరైల్ దీవులపై విమానదాడులు

శత్రుప్రతిఘటన లేదట

వాషింగ్టను, మే 27:

క్యూరైల్ దీవులకు చెందిన షిమూషూ దీవిపైనా, మట్సువా దీవిపైనా అమెరికను విమానాలు గురువారంనాడు దాడులు జరిపినవని అడ్మిరల్ నిమిట్జ్ కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది. దాడులు ఉదయం జరిగినవనీ, శత్రు ప్రతిఘటన లేదనీకూడా తెలుపుతున్నది. ఒక్కొక అమెరికనువిమానమే దాడిలో పాల్గొన్నది.

అక్షరాజ్యాల విమానబలం లోపం

టోకియో, మే 27:

"ఈ మహాసంగ్రామంలో విజయసాధనానికి విమానబలాధిక్యతను సాధించడానికి మేము అహోరాత్రులు శ్రమించిన లేకుండా కలసి పనిచేస్తాము." అని, టోకియోలో మొన్న జరిగిన అక్షరాజ్య ప్రతినిధులసమావేశంలో అందరూకలసి ప్రమాణంచేసి నిశ్చయించుకొన్నారని జపానువార్తాసంఘం ప్రకటించింది. జర్మను రాయబారి హెర్నిక్ స్టాముస్, ఇటాలియను ఫాసిస్టుప్రభుత్వ రాయబారి, సయాము రాయబారి ఈ సమావేశంలో పాల్గొన్నారు. (యూటరు

10-వ నేషనల్ ఇండస్ట్రియల్ ఎక్జిబిషన్,
రాజమండ్రి.

పిఠాపురం యువరాజావారి బంగాళాను ఆక్రమించియున్న ట్రంకురోడుమీద 1944 జూన్ 9 మొదలు అఖండగోదావరి పుష్కరములలో పైన తెలిపిన ప్రదర్శనము జరుగును వారివారి వస్తువులు ప్రదర్శించుటకు దూరప్రాంతములకు, శిల్పులకు సౌకర్యమైన తరుణము. స్టాల్సుకు వెంటనే బుకింగు చేసికొనుడు. వివరములకు:—

ఎస్. నూరుద్దీన్,
మేనేజింగ్ ప్రొప్రయిటరు.
నేషనల్ యిండస్ట్రియల్ యెక్జిబిషన్, రాజమండ్రి.

పశ్చిమగోదావరిజిల్లా రైతుమహాసభ

ఏలూరుతాలూకా పోతునూరుగ్రామంలో జూను 3, 4 తేదీలు.

అధ్యక్షులు : శ్రీకల్లూరి సుబ్బారావుగారు, ఎం. ఎల్. ఏ.
ప్రారంభకులు : శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు, ఎ. బి. ఇ.
(అధ్యక్షులు, కెన్నరాష్ట్రీ వ్యవసాయకుల సంఘము)
పతాకోత్సవం: శ్రీమతి భారతీదేవిరంగా(మాజీఅఖిలభారత కిసాన్ సభాధ్యక్షురాలు)
చేతిపరిశ్రమల ప్రదర్శనం: శ్రీకలగర నాగభూషణచౌదరిగారు, బి.ఏ.,బి.ఎల్.
ప్రతినిధి రుసుము రు. 1/-
జిల్లాలోని రైతుసోదరు లందరు తప్పక విచ్చేయ ప్రార్థన.

కొమ్మారెడ్డి బాపయ్య,
ఆహ్వానసంఘాధ్యక్షుడు.
సామవేదం సత్యనారాయణమూర్తి,
కార్యదర్శి.

షరా:—పోతునూరుగ్రామం ఏలూరుకు 7 మైళ్లు, బస్సు సర్వీసు కలదు. వీరుపోలు స్టేషనుకు 6 మైళ్లు. బండ్లు దొరకును. తూర్పునుండి బస్సుమీద వచ్చువారు గుండుగొలనువద్ద దిగవలెను. బండ్లు ఏర్పాటు చేయబడును.

బిడ్డల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులకు
జమ్మివారి 'లివర్ క్యూర్'
నోటీసు

మాప్రతినిధి దిగువ తెలిపిన స్థలములలో ఆయా తేదీలయందు పర్యటనమొనర్చెదరు. కాబట్టి బిడ్డల లివర్ & స్ప్లీన్ జబ్బులగురించి యావన్మంది వారితో ఉ॥ 9గం॥ నుండి 11-30 గం॥వరకు సా॥ 3-30 గం॥లనుండి 6 గం॥లవరకు సంప్రదించవచ్చును.

స్థలము.	తేదీ.	అడ్రెసు.
కడప	2, 3-6-44	మెసర్సు సంజీవి ఫార్మసి
తిరుపతి	5-6-44	మెసర్సు కే. హెచ్. అబ్దుల్ మజీద్ అండ్‌కో., బజార్‌స్ట్రీట్
నెల్లూరు	7, 8-6-44	మెసర్సు సి. సుబ్బారావు అండ్ సన్సు, ట్రంకురోడు

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు,
మదరాసు : : కుంభకోణం,

పండితారాధ్యచరిత్ర

ద్విపదవాఙ్మయములో అద్వితీయమైన ప్రసిద్ధిగడించినది పాల్కురికి సోమనాథుని పండితారాధ్యచరిత్ర. జానుతెనుగుసౌందర్యమున కిది ఆటపట్టు. అటువంటి ఉత్తమ గ్రంథమునకు నిర్దుష్టమయిన ప్రచురణ మా 'పండితారాధ్యచరిత్ర.' మూలమందలి విశేషములను, గ్రంథవైశిష్ట్యమును, కవికీటికగాథలను కూలంకషముగా సమీక్షచేసి శ్రీ వా॥ చిలుకూరి నారాయణరావుగారు బహు శ్రమపడి వ్రాసిన బృహత్సీతిక మా ప్రచురణ ప్రత్యేకత్వమును ఇనుమడింపచేయుచున్నది. పండితారాధ్యచరిత్రకు ఇటువంటి ఉత్తమోత్తమప్రచురణ 'సభాలో నభవిష్యతి.' నేడే ఒక కాపీ తెప్పించుకొని, చూచి, చదివి, జానుతెనుగు నుడికారములను, పలుకుబళ్లను, సౌందర్యమును గ్రహింపుడు.

చక్కని క్యాలికో బైండు. ప్యాకింగు పోస్టేజితో సహా వెల రూ. 6-4-0.

ఆంధ్ర గ్రంథమాల: తపాలాపెట్టె 212: మద్రాసు

GLUCONATE-D.

గ్లుకోనేట్ - డి.

విటమిన్ డి కలిగియున్న కాల్షియం

గ్లుకోనేట్ రుచిగల చాకొలెట్ బిళ్లలుగా తయారుచేయబడినవి. కాల్షియం తక్కువగా నున్నప్పుడు వాడవచ్చును. గర్భిణీ స్త్రీలకు, పసిపిల్లలకు పాలిచ్చుతల్లులకు, ఎముకపుష్టి ఏర్పడుటకు పిల్లలకు ఉపయోగింపవచ్చును.

ఐ. టి. యల్. ప్రాడక్టు.

గవర్నమెంటు ఇండస్ట్రియల్ అండ్ టెస్టింగు లేబరేటరీ,

మల్లేశ్వరం పోస్టు, — — — బెంగుళూరు.

మదరాసు రాజధానికి ఏజంట్లు :

బెస్టు అండ్ కంపెనీ, లిమిటెడ్.

తపాలాపెట్టె నెం. 63, మదరాసు.

వాళ్లకు సరియైన బలవర్ధక ఔషధం కావాలి

సరియైన వర్షం సరియైన మంచు కనక లెవియకపోతే విత్తన్ని పెంచడం మహావిమర్శ పుట్టిస్తుంది. అలంబిక్‌వారి "గ్రైప్ క్యూర్" ఈ విమర్శలకు లేకుండా చేస్తుంది. విత్తనకు విరుద్ధపాలు, దీనాలు కలిగించే జాడ్యము, కడుపుపుట్టు, కడుపులో పూర మొదలైన చిన్న చిన్న జబ్బులకు అన్నిటికీ అలంబిక్ వారి "గ్రైప్ క్యూర్" వాడుడు. పండ్లు వచ్చే కాలంలో అలంబిక్ "గ్రైప్ క్యూర్" ఉపయోగపడతదనే శాస్త్రీయంగా వారంరోజుల వివరించి పండ్ల విత్తన్ని మంచి విత్రాంతి చిస్తుంది.

"గ్రైప్ క్యూర్" వాడటంతో అనేకమంది తమ పిల్లల్ని ఆరోగ్యవంతంగానూ, పుష్టివంతంగానూ పెంచగలుగుతున్నారు. పిల్లల విషయంలో వారు దీనిమీదనే ఆధారపడతారు.

అలంబిక్
గ్రైప్ క్యూర్

అలంబిక్ కెమికల్ వర్క్సు కంపెనీ, లిమిటెడ్, బరోడా.

A1. 100—Telugu

ఆంధ్ర నగరాలలో బియ్యానికై ఇబ్బంది

చీరాలలో సామ్యపరిస్థితులేర్పరుప కలెక్టరు కృషి

(మా విలేఖరుల వద్దనుండి)

చీరాల, మే 21:— ఒంగోలు నుండి కలెక్టరు ఆర్. సి. జోషీగారు మున్నటిదినం స్థానిక బియ్యంమిల్లు యజమానులను, స్థానిక వుద్యోగస్థులను, పురప్రముఖులను, వర్తకులనూ సమావేశపరచి, కలెక్టరుగారు జారీచేసిన గరిష్టధరల వుత్తరువును చదివి వినిపించి పట్నంలోని బియ్యం పరిస్థితుల చక్కబరచుటను గురించి ఆలోచించిరి. గౌరవ్‌చేగ్ సాహెబుగారి నాయకత్వాన ప్రజల ఇబ్బందులను రాయబారవర్గంవారు సబ్ కలెక్టరుగారికి తెలిపిరి. స్థానిక సహకారసంఘం డిపోలకు తగిన ఆర్థిక వుద్దసు లేనందున ఎక్కువ సరుకు నిల్వచేయలేకపోతిరి. కలెక్టరుగారి సమక్షంలో 1500 రూపాయిలకు చేర్లు కొనబడెను. వెంటనే కొంతబియ్యాన్ని స్టోర్సుకు ఇప్పించిరి కొత్త గరిష్టధరలకు కూడా రైతులు ధాన్యం విక్రయింప నిరాకరించుచున్నారని కొందరు తెల్పుచుండగా, అట్లయిన 10 వేల బస్తాకు మాండీరు చేసి స్థానిక మిల్లుల కిప్పింతునని వాగ్దానంచేసిరి.

రైతులవద్దకు నేరుగా మిల్లు బిలాకలెక్టరు వారు నిర్ణయించిన ధరలకు కొనవలసిందని మిల్లు యజమానులకు సలహా నిచ్చిరి.

కృష్ణాలో కమాండియరింగు

బందరు, మే 20:— కలెక్టరుగారు నిర్ణయించిన ధరలకు రైతులు ధాన్యం అమ్ముటలేదు. ఇక్కడ బియ్యం స్టాకు తగ్గిపోయింది. రేషనింగు అమలు జరుపుట కవసరమైన బియ్యాన్ని సప్లయిచేయుటకు కంట్రాక్టు ఇచ్చియుండిరి. కాని రైతులనుండి తెనుకు ధాన్యం రావడం లేదని, అధికారులే ధాన్యం సప్లయికి ఏర్పాటు చేయాలనీ లేకుంటే బియ్యం సప్లయిచేయలేమనీ, ఈ 13 వ తేదీన కలెక్టరుగారికి మిల్లు యజమానులు తెలుపుకొనిరి. అందుపై ఒక ధాన్యం కొనుగోలు తహశీల్దారు నియమింపబడెను.

ప్రస్తుతం ఇక్కడ ఏర్పడిన విషమ పరిస్థితులనుగురించి, ఇక్కడకు వచ్చిన సివిల్ సప్లయిస్ డిప్యూటీ కంట్రోలరు వి. హనుమంతరావుగారిని ప్రశ్నింపగా, తెగినంత బియ్యంస్టాకు ఏర్పడితే గాని బందరులో రేషనింగు అమలు జరుపబడదనీ, ఈ 28 వ తేదీనుంచి గుడివాడలో రేషనింగు అమలులోకి వచ్చునని చెప్పిరి. ప్రస్తుతం నిర్ణయించిన యూనిట్లు సరిపోదని జిల్లాలో జరుగుతూవున్న ఆందోళనను గురించి ప్రశ్నింపగా, ఒకనెల రోజులు అమలు జరిగింతరువాతగాని ఇందు విషయమై ఏమీ నిర్ణయంచేయుట సాధ్యం కాదని చెప్పిరి.

చౌకధాన్యం డిపోలు

బెజవాడ, మే 21:— బీదల సౌకర్యార్థం ఇచట మూడు సంవత్సరాలుగా చౌకధాన్యం డిపోలు నడుపబడుచున్నవి. స్థానిక సబ్‌కలెక్టరుగారి యధ్యక్షతను సదరు కమిటీవారు సమావేశమై గతసంవత్సరంలో వచ్చిన 28,177-15-0 నష్టాన్ని అంగీకరించుతూ తీర్మానించారు. రేషనింగు అమలులోనికి రాగానే ఈ డిపోలను ఎత్తివేయుటకు తీర్మానించిరి.

చౌకబియ్యము డిపోలు

సర్వరాయపేట, మే 16:— షుమారు పదిగ్రామముల నుండియు స్థానిక రెవిన్యూ అధికారులు, కమ్యూనిస్టులు, మరియు స్థానిక సహకారసంఘమువారి సహకారము చేతను యీ పట్టణమున వివిధ వార్డులయందును బియ్యము డిపోలను యేర్పాటుజేసి కంట్రోలు ధరకు బియ్యమును విక్రయింపజేయించుచున్నారు.

బియ్యంరేషనింగ్ 28 నుంచీఅమలు

పెద్దాపురం:— ఇచట 28 నుంచి రేషనింగు అమలులోకి వస్తుంది. ఇప్పటికి 15 రేషనుడిపోలు ఏర్పాటు చేయబడెను. అందరికీ రేషనుకార్డుల పంపకం పూర్తి అయింది. కాని రేషనుప్రకార మిస్తాబడు బియ్యం చాలదని ప్రజల్లో ఆందోళన బయలుదేరింది. చేసేత పారిశ్రామికులకు నేతకు గంజి అవసరం. అందుకు వారికి కొంత అదనపు బియ్యం అవసరం. కాని వారి విషయమై ఎలాంటి ఏర్పాటులు చేయలేదు.

కృష్ణాజిల్లా ఆహారసంఘం సమావేశం

బందరు:— పై సమావేశం 22 వ తేదీన ఇచట జిల్లా కమర్షియల్ టాక్స్ ఆఫీసరుగారి అధ్యక్షతను జరిగింది. ధాన్యం గరిష్ఠధర బస్తా 1 కి 11-0-0 నిర్ణయించిన కలెక్టరుగారి జిల్లా రైతుసంఘం ప్రధాన కార్యదర్శి కాట్రగడ్డ రాజగోపాలరావుగారు గావించిన ప్రతిపాదన ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

కడపలో కట్టెలకు ఇబ్బంది

ఒకడిపోలోకూడ ఒకకట్టెలేదు

(మా విలేఖరుల వద్దనుండి)

కడప, మే 25:

కడపపట్టణములో వంటచెరుకుల విషయమై ప్రజలు పడుచున్న కష్టములు కడప సేవలర్ వారోత్సవాలు అర్గలపైజరుగా లైన రాయపాటి హెచ్. పి. నారాయణరెడ్డిగారు జిల్లా అధికారుల సభలో జిల్లా కలెక్టరుగారికి తెలియజేసి ఈ పట్టణములోగల ప్రతి కట్టెలడిపోను వారు స్వయముగా చూచి పరీక్షించినపైని, ఒక్కడిపోలో కూడ ఒక్క కట్టె లేదని చెప్పిరి. జిల్లా కలెక్టరుగారు ఇందుకు ప్రత్యుత్తర మొసగుచూ ఇటీవలనే కట్టెలఫరలు మార్పు చేయబడినవనియు, జిల్లా ఫారెస్టు అధికారి ఆ రేట్ల ప్రకారము కంట్రాక్టరుద్వారా సప్లయిచేయుటకు ప్రయత్నింపవలెననియు, త్వరలోనే కో-ఆపరేటివ్ స్టోర్సేల్ స్టోర్సుకు కట్టెలు సప్లయిచేయుటకు తను ఏర్పాటులు గావింపబడునని యు తెలిపిరి:

కట్టెల సమస్య

పాలకొల్లు, మే 20: దాదాపు నూరు సూలుగా ఇక్కడి కట్టెలడిపోలు అన్నీ మూతబడే వున్నాయి సామాన్య ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. దైనందిన వ్యవహారాలకే చాలా అవస్థగావుంది. కడపటిన సంస్కారం వగైరాపనుల మాట చెప్పనవసరమేలేదు.

హిందూస్తానీ ప్రచారక శిక్షణ శిబిరం

కొమరవోలు:— శ్రీ జైసేంద్రకుమార్ గారు ఈనెల 29 వ తేదీన ఇచటకు రానున్నారు. పై శిబిరం విద్యార్థులకు ఉపన్యసించుతారు. జైసేంద్రకుమార్ గారు హిందీ సారస్వత ప్రపంచంలో ఉన్నత స్థానాన్ని పొందిన గొప్ప ఆధునిక రచయిత.

నిడదవోలు:— రావిపెట్ట గ్రామంలో నయ్యి త్రవ్వుతూవుండగా, అచట పట్టి పనిచేస్తూవుండిన హరిజనయువతి ఒక్కర్తె భావిగోడమీదనుంచి నడుస్తూవుండగా తాగాడి విరిగి భావిలోపడెను. వెంటనే ఆసుపత్రికి తీసుకునిపోగా, కాని మరునాడామె మరణించెను.

పంచదార కరువు

నిడదవోలు:— గత 15 వ తేదీనుంచి ఇచట పంచదార దొరకడంలేదు. ప్రజలు చాలా ఇబ్బందిపడుచున్నారు.

నిడదవోలు, మే 24:— ఈ నెలాఖరకు కాలువల నీరు వచ్చును. గనుక, పశ్చిమ గోదావరి జిల్లాలోని కాలువల ప్రక్కనున్న గ్రామాల సహకార స్టోర్సు అన్నింటికీ సామగ్రి సప్లయిచేయడానికి గోదావరి సహకారకేంద్ర స్టోర్సువారు, అవసరమగు ఏర్పాట్లు చేస్తున్నారని తెలియుచున్నది.

అనకాపల్లి:— ఆంధ్రాబ్యాంకు వారి బ్రాంచి కార్యాలయం ఇచట ఈ 20 వ తేదీన ప్రారంభింపబడినది బ్యాంకి మేనేజింగ్ డైరెక్టరు తాడేపల్లి శ్రీరాములు గారు, ఈ బ్యాంకు ఏవిధంగా అభివృద్ధి చెందింది పురప్రముఖుల సమావేశంలో వివరించి ఆంధ్రులందరూ తను ప్రోత్సాహ మివ్వవలసిందని కోరిరి.

నాటకప్రదర్శనం

అమలాపురం:— బెజవాడ ఆంధ్ర రాష్ట్ర హిందీప్రచారక నాట్యమండలి వారిచే స్థానిక శ్రీ రామకృష్ణ హిందీసదనము ద్వితీయవార్షికోత్సవం సందర్భంలో "పుజారిణి" అనునాటకము ప్రదర్శింపబడెను.

పిఠాపురం:— సూర్యరాయవిద్యానందగ్రంథాలయమున శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి అధ్యక్షతనున కళాకేళి నిశీతనప్రారంభోత్సవము, "ఆతుయపాత్ర" అను లిఖితపత్రిక ప్రారంభోత్సవం జరిగింది. శ్రీ ఓలేటి పార్వతీశ్వరకవిగారు సభను ప్రారంభించి రెండుసంస్థలను ఆశీర్వదించిరి.

అఖిలభారత సోవియటు మిత్రమండలి

జూన్ 3, 4 తేదీలలో భూలాభాయి దేశాయ్‌గారి అధ్యక్షతను బొంబాయిలో జరుగుచుంది అనీ, వివిధ రాష్ట్రాల నుంచి ప్రముఖశాస్త్రవేత్తలు, సోవియటు అభిమానులు, ఇందులో పాల్గొంటారనీ, ఆంధ్ర రాష్ట్రంనుంచి ప్రతినిధులుగా చెళ్లగోరు వారు ముందుగా తమకు తెలియజేస్తే తగ్గ ఏర్పాట్లుచేస్తామనీ కంభంపాటి సత్యనారాయణ (అర్గలపైజరు)గారు బెజవాడనుంచి వ్రాస్తున్నారు.

గుంటూరుజిల్లాలో ధరల నిర్ణయం

చీరాల:— బియ్యమునకు, వడ్లకు, జిల్లా కలెక్టరుగారు నిర్ణయించిన గరిష్ఠధరల యెడ సంతృప్తిని వెల్లడించుచూ కొల్లా శ్రీరాములు చౌదరిగారొక ప్రకటన చేసినారు. ఈ పద్ధతిప్రకారం మిల్లుజయమానులకు నష్టం వుండదని వీరు తెల్పుచున్నారు.

కడపజిల్లాలో సోపురాయి పరిశ్రమ

ఆర్థికాభివృద్ధి బోర్డుసభ్యుని సూచనలు

(స్వకీయవిలేఖరి)

కడప, మే 25.—

దత్తిమండల ఆర్థిక అభివృద్ధి బోర్డు సభ్యులైన శ్రీ ఏ. కృష్ణప్పగారు సోపురాయి అను ఒకవిధమైన రాయి ఈ జిల్లాలో అన్ని ప్రదేశములలోను విస్తారముగా చిక్కుననియు; దానిని గృహకృత్యములకు ఉపయోగమైన పాత్రసామగ్రిగా చేయుటకు అనుకూలపడుననియు, ఈ పరిశ్రమను అభివృద్ధిచేయుట ముఖ్యమనియు; దానివల్ల అనేకులకు జీవనోపాధి లభించుననియు ఇటీవల జరిగిన కడప జిల్లా అధికారుల సభలో తెలియజేసి ఆరాళ్లనుకూడ సభ్యులకు చూపిరి. ఇదేకాక, మిద్దెకప్పులకు పెంకుకుబదులుగా ఒకవిధమైన పలకరాయి ఉపయోగింపవచ్చుననియు, అట్టి రాయికూడ ఈ జిల్లాలో లభించుననియు తెలిపి, అటువంటి రాతిని కూడ చూపిరి. అందుపై జిల్లాకలెక్టరుగారు, స్పెషల్ డెవలప్‌మెంటు ఆఫీసరుగారు ఈవిషయమై విచారణచేసి త్వరలో రిపోర్టు పంపుటకు ఉత్తరువుచేసిరి.

శ్రీ కృష్ణప్పగారి సలహా ననుసరించి, బంజరుభూములలో సీమకొనుగ, హిందూదేశపుకొనగకెట్టు వేయుటకును, వాని ఆకు భూములకు ఎరువుగా ఉపయోగించుటకు రైతులకు 10 సం॥ కాలుపై బసుటకును, మొదటి 5 సం॥ పన్ను చెల్లింప అవసరము లేదనియు, మిగత 5 సంవత్సరములు పన్ను చెల్లించులాగునను ఒడంబడికపై బంజరు భూములను రైతులకు ఇచ్చుటకు తీర్మానింపబడెను.

జూలై మొదటివారములోను ఆగస్టు ఆఖరువారములోను ఈ జిల్లాలో వివిధ రకములైన చెట్లు నాటుటకు తీర్మానింపబడెను.

చీరాల:— స్థానికపత్రికా రచయితలు రావుల దేవేంద్రనాథం పంతులుగారి అధ్యక్షతను సమావేశమై వి. యస్. రామస్వామిశాస్త్రిగారి మరణమునకు విచారము తెల్పుచూ, వారి కుటుంబమునకు సానుభూతిని ప్రకటించుచూ తీర్మానాలు చేసినారు.

అమలాపురం: స్థానిక హిందీప్రేమమండలి కార్యాలయంలో పేరూరి అంజనేయశర్మగారి అధ్యక్షతను తూర్పు గోదావరిజిల్లా హిందీప్రచారకుల సమావేశం జరిగింది. నూతన సంవత్సరానికి పాలకవర్గం ఎన్నుకోబడింది. సాగి సూర్యనారాయణరాజుగారు అధ్యక్షులు, దేవగుప్తపు విశ్వేశ్వరరావుగారు ఉపాధ్యక్షులు, అనప్పిండి అన్నాజీరావు, గరిమెళ్ల సూర్యనారాయణమూర్తిగార్లు కార్యదర్శులు.

మదరాసు రేడియో

మే 30 మంగళవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-10 యస్. రాజలక్ష్మి. మ॥ 1-40; 2-30 రికార్డులు. మ॥ 3-0; సా॥ 4-30 భవాని గజేలన్ (వీణ) సా॥ 5-30; రా॥ 10-0 టి. అమృతవల్లి. 6-40 జంత్రసమ్మేళనం. 7-10 టి. సాదుక్‌హుసేన్. 7-45 నవీన చికిత్సా విధానం తెలుగుప్రసంగం. 8-0 తిడ్డె కృష్ణ అయ్యంగారు. 9-0 గ్రంథవిమర్శ.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులో వార్తలు. సా॥ 7-0 టి. సాదుక్ హుసేన్. 7-10; రా॥ 9-20 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

మే 31 బుధవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; సా॥ 5-30 పి. యస్. గోవిందస్వామినిత్యె (నాగస్వరం) మ॥ 1-0 సా॥ 7-10 ఏ. నారాయణరావు, మ॥ 1-40; 2-30; రికార్డులు. మ॥ 2-10 కే. వి. దాస్; 3-0 పి. యస్. రాజం. సా॥ 6-40 జంత్రసమ్మేళనం. 7-45 అధునాతనరచన (తెలుగు ప్రసంగం) 8-0 టి. జ్ఞానాంబాళ్. 8-30 లయచిత్రం. రా॥ 10-0 వి. బి. ఆర్. వాద్యసంగీతం.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులో వార్తలు. సా॥ 6-40 అజామిలోపాఖ్యానం (తెలుగు హరికథ) 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. రా॥ 9-20 వి. నేరుకామయ్య (ఫిడేలు)

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, మే 27

న్యూయార్కు ప్రత్తి: జూలై 20.80/20.83 అక్టోబరు 20.16/20.19 డిసెంబరు 19.91 19.91 జనవరి 19.85/19.85 మార్చి 19.69/19.69 మే 19.48/19.48 మిడ్లింగ్ హూస్టన్ 20.78

జూలై (గరిష్ఠధర) 20.85
(కనిష్ఠధర) 20.77

జూలైకై వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల		20.85
నిన్న	"	20.84
నేటి ముగింపు వెల		20.80
నిన్న	"	20.83

కేసరికుటీరం లిమిటెడ్, రాయపేట, మద్రాస్.

బియ్యం, పిండి మిల్లు యజమానులకు!
యెమెరీ వాడుకదారులందరికీ
"అలిరాక్సు" సింతెటిక్ యెమెరీ
"అలిరాక్సు" సరియైన యెమెరీ

తయారుచేయువారు:—E. K. Dickins, Shevaroy Bauxite Mines, Yercaud P.O.

ఇది మొదటి తరగతి యిండియన్ ప్రొడక్టు. విదేశములనుండి దిగుమతి చేయబడుచున్న ఇతరతరగతి యెమెరీకంటె శ్రేష్ఠమయినదిగా కాలమున్నను, దానితో సమానమయినదిగ పరిగణింపబడినది. ఇతర యిండియన్ యెమెరీకన్నను మిక్కిలి మేలైనది.

"అలిరాక్సు" ఇండియాగవర్నమెంటు సప్లయి డిపార్టుమెంటువారిచే ఆమోదింపబడినది. సదరు డిపార్టుమెంటుకును, ఇండియన్ రైల్వేలకును పైమానిళాభజారిని సప్లయి చేయబడుచున్నది ఇతర వివరములకు:

M/s. GORDON, WOODROFFE & CO., (MADRAS) Ltd.
P. B. No. 42, MADRAS.

మొగలులకాలంలో ప్రజలు ప్రయాణములకు

ఇనుపకడ్డీలు అమర్చిన చక్రములతో గరగరమని నడచు బండ్లలో ప్రయాణము చేయుటకు విసిగివేసారేవారు.

కాని యిపుడో

స్వస్తికా బ్రాండ్ బండ్లు టైర్లు

టోంగా టైరు

మీకు అట్టి భయము తొలగించి మీ బండి సముద్రపు అలలుమాదిరి మెత్తగా నడచునట్లు చేసినవి.

THE EAST INDIA RUBBER WORKS LTD. PRODUCT.

డిస్ట్రిబ్యూటర్సు:

బసంత్ గోకేల్ అండ్ కో

గాంధీనగర్, బెంగుళూరు సిటీ.

చీట్లపేకలు

మంచి పనితనము, సరసమైన ఖరీదు.

వివరములకు వ్రాసి తెలిసికొనుడు:

GOSRIS LIMITED,

209, CLOTH BAZAR ROAD,

ERNAKULAM.

అగ్ని, మోటారుకారు భీమాకు

యునైటెడ్ ఇండియా

ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, ఎస్ప్లనేడ్, మద్రాసు.

టెలిఫోన్ : 4241
Grams : "UNIGEN"
పోస్టుబాక్సు : 1207.

ఇండియన్ బ్యాంక్, లిమిటెడ్.

సీజన్ డిపాజిట్లు

రు. 10,000 అంతకు పైబడిన మొత్తములు యిప్పుడు దిగువ తెలిపిన వడ్డీరేటుకు తీసికొనబడును.

3 నెలలకు నం॥ నకు 2%
4 " " 2½%

అటునంటి డిపాజిట్లు 1944 సెప్టెంబరు 30-వ తేదీ తరువాతనుండి అనుమతింపబడవు.

ఎన్. గోపాలఅయ్యర్,
కార్యదర్శి.

రాజా స్నో

మొటిమలను పోగొట్టి అందము నిచ్చును
వెల రు. 1-4-0.

రాజా స్నో హైక్ ఆయిల్
సీసా ఖరీదు రు. 2/-

ఘట్టి గంధకయుతమైన రాగితగరమిశ్రమము

K బ్రాండ్

మిశ్రమమే

ఇది ఎక్కువ ఒత్తిడిగల వాల్వులలోను, పెద్ద బేరింగులు పరీక్షకు నిలచినది.

నెం. 1: మంచి టెన్షన్‌గల ఘట్టి గొప్ప శక్తితో కూడిన లోహమిశ్రమము. మంచి రకపు పూతలకు పనికివచ్చును. చక్రాలకు, వాల్వులకు, జాయింట్ల అతుకులకు రిక మెండు చేయబడినది.

నెం. 2: మార్కెటులో నున్నవాటికంటె చాలమంచిది. దుమ్ముధూళి, అతుక్రములు అంటివుండవు. మంచి శక్తితో ఘట్టిగాయుండవలసిన పోతలకు చాలమంచిది.

నెం. 3: చుట్టబడిన గంధకధృతమైన రాగి తగర మిశ్రమము. బి. యస్. యస్. కు, ఏ భాగానికైనా పూతపూయబడిగాని, ఇంగాట్లుగా గాని దొరకును. సాగుటకు తగినంత మెత్త దనం కలిగి ఘట్టిగా యుండును. పెద్దపట్టాలు గాను, ముక్కలుగాను, అద్దలుగాను, తీగెలు గాను దొరకును.

K బ్రాండ్ మిశ్రమములు

మిగతా K బ్రాండ్ మిశ్రమములు, రాగి, ఇత్తడి, తుత్తునాగము, పైపులోహము, ఒరుసుకు పోనట్టివంటి లోహం మరియు అతుకులోహము దీనిక్రిందకే వచ్చును.

పై ప్రచురింపబడిన లోహ మిశ్రమములు కోరిన వందబరును.

కమని మెటల్ రిఫైనరీ అండ్ మెటల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్.
జయపూర్.
(ఆదూపాడ్ స్టేషనులో స్థాపితము)
బి. బి. సి. ఐ. రైల్వే 5.

Descriptive folders on any of the above alloys will be supplied on request, to Bombay Office, Devkaran Nanjee Building, Elphinstone Circle, Fort, Bombay Tel. No. 30586

ఆహార పరిస్థితి

మదరాసు అధికారులతో డైరెక్టరు జెనరలు సంప్రదింపులు

ఉదకమండలం, మే 26:

చెన్నరాజధానిలో ఆహార పరిస్థితిని గూర్చి నిన్న యిక్కడ ఆహారపు డైరెక్టరు జనరలు శ్రీ బి. ఆర్. సెన్ ఇండియా ప్రభుత్వ స్టాటిస్టికల్ ఆఫీసరు శ్రీ రావు గార్లు యింకా పలువురు మదరాసు ప్రభుత్వాధికారులు హాజరైన సమావేశంలో చర్చింపబడెను. ఈ సభకు మదరాసు గవర్నరు అధ్యక్షులు శ్రీయస్. వి. రామమూర్తిగారు అధ్యక్షత వహించారు.

ఇతర రాష్ట్రాలనుండి యీ రాష్ట్రానికి కొన్నిరకాల ఆహారపదార్థములను సప్లయి చేయుచేవిషయమును గూర్చియు, మలబారువంటి లోటుజిల్లాల స్థితిగూర్చియు చర్చలు జరిగి నిర్ణయాలు జరిగెను.

మలబారుజిల్లాలో ఆహారస్థితినిగురించి ఒక ప్రభుత్వ ప్రకటన త్వరలో జారీచేయబడును.

స్వంత ఉపయోగముకై తెప్పించుకొనే బియ్యం

చెన్నపురి, మే 27:

చెన్నపట్టణ వాస్తవ్యులు తమ భూములలోపండే బియ్యమును స్వంత ఉపయోగమునకై ఏకకాలములో మూడు నెలలకు సరిపోయేటంత సరుకుగాని లేక 12 మణులు మించనట్టి 6 బస్తాలుగాని (ఏదితక్కువైతే అది) తమ నగరానికి తెప్పించుకోవచ్చునని మే 15 వ తేదీన సివిలు సప్లయి కమీషనరు ప్రకటించారు. ఈ సౌకర్యం జిల్లాలలోని రేషనుఏరియాలకు కూడా వర్తింపజేయుటకు ఆలోచిస్తున్నట్లు అపుడు ప్రకటింపబడెను. ప్రభుత్వంవారు యీ సౌకర్యమును యిపుడు జిల్లాలలోని అన్ని రేషనుఏరియాలకు వర్తింపజేసియున్నారు

ఉద్యోగవార్తలు

కర్నూలుజిల్లా ఆరోగ్యశాఖాధికారి ఎం. కె జాబ్‌గారికి జూన్ 1 వ తేదీ నుంచి రెండు నెలల సెలవు, డి ఎం, అర్బుదస్వామి పిళ్లె (డి. నై. ఎస్. పి) గారికి మూడు నెలల సెలవు, ఫ్యాక్టరీల ఇనస్పెక్టరు కాసిం అలీ సాహెబ్‌గారికి ఆరు నెలలు సెలవు ఇవ్వబడింది.

ఐ. ఎం. ప్రైఫెక్ ఐ. సి. ఎస్. గారు సెలవునుంచి రాగానే బళ్లారి జిల్లా కలెక్టరుగా పనిచేస్తారు. అక్కడ వుండే పి ఎస్ నరసింహయ్యంగార్ కాజమండ్రి అర్బనుకాలేజి ఇంగ్లీషు లెక్చరర్‌గ వెళుతున్నారు.

డి. ఎస్. పి. ల మార్పు

అనంతపురం డి. ఎస్. పి. ఎం. కృష్ణమూర్తిగారు కృష్ణాజిల్లా డి. ఎస్. పి గానూ, కర్నూలు డి. ఎస్. పి. ఎ. కె కుప్పుస్వామిగారు అనంతపూరుకు మార్చబడ్డారు. కృష్ణా డి. ఎస్. పి. ఖానుబహదూర్ ఖాజా మోహిద్దీనుగారు కుప్పుస్వామిగారి స్థానానికి కర్నూలు డి. ఎస్. పి గా పనిచేస్తారు.

తిరువణ్ణామలై ప్రయాణ నిషేధం

తిరువణ్ణామలైలో ఈ నెల 31 జూన్ 6 వ తేదీలమధ్య కుంభాభిషేకం జరుగుతుంది 30 మైళ్లలోపలవుండే స్టేషన్లనుంచి అక్కడకుపోయే యాత్రికులకు టిక్కెట్లు ఇవ్వరాదని ప్రభుత్వంవారు ప్రకటించారు.

యస్. యస్. యల్ సి. పరీక్షా ఫలితాలు

యస్. యస్. యల్. సి పరీక్షా ఫలితాలు యీ నెలాఖరులో సిద్ధమౌతుందనీ జూను మొదటి వారంలో ప్రచురింపబడుతవని తెలుస్తున్నది.

గ్రామోద్యోగులు

గ్రామోద్యోగులకు గూడా తర్ఫీదు నివ్వటానికి విరిసే మళ్లీ స్కీము గూడా తయారు చేయవలసిందని ఆదేశించారు.

రైలుబండి నుండి పడినందుకు గాయాలు

నిన్న సాయంకాలము పట్టాభిరాంపేటనుండి దేవసేనాపతి అను నొక మేస్త్రి నడుస్తున్న రైలుబండినుండి పడి గాయపడి నందున చికిత్సకు గాను జనరలు ఆసుపత్రిలో చేర్చబడెను.

గాంధి-నెహ్రూలకు శాంతిసభలో స్థానం

గౌ॥ శాస్త్రిగారి ప్రసంగం

మదరాసు, మే 28:

భారతదేశం తరపున మాట్లాడగల మహాత్మాగాంధీ పండిత జవహర్‌లాలు నెహ్రూగార్లకు శాంతిసభలో తప్పక ప్రాతినిధ్యం ఉండాలని గౌ॥ వి. యస్. శ్రీనివాసశాస్త్రిగారు నిన్న సాయంత్రం లక్ష్మీపురం వై. యం. సి. ఏ. యాజమాన్యమున జరిగిన సభకు అధ్యక్షతవహిస్తూ పలికిరి. శ్రీ ఇ. వినాయకరావుగారు అసెంబ్లీబడ్జెటు సమావేశము తదనంతరం అనే విషయమై ఉపన్యసించిరి.

శ్రీ వినాయకరావుగారు ప్రసంగిస్తూ కాంగ్రెసు ముస్లింలీగు పక్షాలు కలయుటకత అసెంబ్లీ బడ్జెటు సమావేశంలోని విశేష సంభవమనిన్నీ దేశములో అన్ని పక్షాలు తమ విభేదాలు మరచి ప్రభుత్వంవారు వెంటనే జాతీయ ప్రభుత్వమును నెలకొల్పాలనీ కోరుతూ తీర్మానాలు గావించాలని చెప్పారు.

ఆయుధ బలంగల జాతిసమితి

గౌ॥ శ్రీనివాస శాస్త్రిగారు మాట్లాడుతూ యీ బాగా చెప్పారు: ప్రపంచ శాంతి రక్షణను సర్వాధికారం గల అంతర్జాతీయ సమితియే సాధించ గల్గును. ఆ జాతి సమితికి సమిష్టి సైన్యంబలం వుండుట అవసరం వెనకటి జాతి సమితి అన్ని దేశాలవారు సేనలు ఉంచుకోటానికి అనుమతించిన కారణమున యీనిపత్తు యిప్పుడు సంభవించియున్నది. చర్చిలుగారు ప్రధానిగా నుండే అంతవరకు భారతదేశానికి మంచిరోజులు రాగలవని తలచ వీలులేదు.

ఇండియాలో ప్రతిష్టాపన తొలగించి జాతీయ ప్రభుత్వం స్థాపించడం అవసరం. అందుకు కాంగ్రెసు నాయకులందరిని ముందుగా ప్రభుత్వంవారు వదిలివేయాలి రంగు భేదము ఏమాత్రం పాటించరాదు. దానివల్లనే చాలా కలతలు చెలరేగుతున్నాయి. రంగు భేదాలవల్ల ప్రారంభమయ్యే యుద్ధం అత్యంత భీషణముగా నుండగలదు. మనం శ్వేతజాతిచే పాలింపబడుచున్నాము. భారతజాతికి స్వాతంత్ర్యం లభిస్తే నేతప్పజాతీయాభ్యుదయం జరుగదు ప్రజాభిమానం చూరగొన్న నాయకులు శాంతిసభకు భారతప్రతినిధులుగా వెళ్లాలి గాని అమెరీ, వెనుకసర్ ఫిరోజుఖాను నూను, కాశ్మీరు మహారాజా వంటి వారు కూర్చొని ప్రాతినిధ్యం వహించకూడదని శాస్త్రిగారు నడిజె[illegible]

శ్రీ శ్రీనివాసరాఘవనుగారి వందనార్పణంతో సభ ముగిసెను.

బొంబాయి నౌకాగ్ని పంచాయతీ నిర్ణయం

బొంబాయి, మే 27:

బొంబాయిరేవులో ఇటీవలఒక నావలో ఉన్న మందుగుండు సామాను నిప్పంటుకొని బ్రహ్మాండమైన ప్రేలుడు ఏప్రిలు 14 తేదీని సంభవించెను.

ఆప్రమాద సందర్భంలో ఒక నావలో చాలమంది గాయపడిరి. కొందరు నీటిలో మునిగి మరణించిరి. 380 మంది మృతశరీరములగూర్చి శవపంచాయతీ రహస్యంగా జరుపబడెను. ఆపంచాయితీ తీర్పులో యిట్లు వ్రాయబడెను.

నావలో దూసరకు కొంతయున్నది. అది నిప్పంటుకొనెను. ఆ నావలోనే మందుగుండు సామానుకూడాఉంది. అగ్నిరగుల్కొన్న దూదినుండి యీ మందు సామగ్రికూడ నిప్పంటుకొనెను. ఆదూదికి నిప్పంటుకొనుటకు ఎవ్వరి నిర్లక్ష్యమున్నూ కారణభూతముకాదు. నావలోనివారి దురాగత మేదియును అందుకు కారణము కాదు.

కె. జి. గోక్లేగారి కేసు

ప్రీవీ కౌన్సిలుకు బొంబాయి ప్రభుత్వ అపీలు

హుబ్లీ, మే 27:—

బెల్గామ్ వాస్తవ్యుడగు కే. జి. గోక్లే యమ్. యల్. ఏ. గారు బొంబాయి హైకోర్టులో హేబియస్ కార్పసు దరఖాస్తు దాఖలు చేయగా ఆయనను విడుదల చేయవలసినదని ఫుల్ బెంచివారు ఉత్తరువు గావించిరి. ఫెడరల్ కోర్టుకు అపీలు చేయు నివ్వవలసినదని బొంబయి ప్రభుత్వమువారు గావించిన ప్రార్థనను ఫుల్ బెంచి వారు నిరాకరించిరి. బొంబయి హైకోర్టు వారి ఉత్తరువుపై ప్రీవీ కౌన్సిలుకు అపీలు చేయ బొంబాయి ప్రభుత్వము నిశ్చయించెనని తెలియుచున్నది. (అ. ప్రె)

లాహోరులో 144 సెక్షన్

లాహోరు, మే 27:

లాహోరులో చౌకుమాటి సంఘర్షణ జరిగిన కారణముచేత 70 దినముల పరకు లాహోరు నగర సరిహద్దుల లోపల బహిరంగ సభలు ఏవిన్నీ జరుగరాదని జిల్లా మేజస్ట్రేటు 144 సెక్షను ప్రకారం ప్రజాశాంతి రక్షణకై ఉత్తరువు జారీ చేసెను.

జాతీయాభ్యుదయంలో ఫిలిముల ప్రసక్తి

దక్షిణ ఇండియా ఫిలిం వాణిజ్యసంఘలో శ్రీ రామబ్రహ్మం అధ్యక్షోపన్యాసం

మదరాసు, మే 28:

దక్షిణ ఇండియా ఫిలిం వాణిజ్యసంఘ పంచమ వార్షికోత్సవం నిన్న సాయంత్రం జరిగినది. శ్రీ జి. రామబ్రహ్మంగారు అధ్యక్షత వహిస్తూ తమ అధ్యక్షోపన్యాసంలో యిట్లు నుడివిరి: మహాత్మా గాంధీగారు విడుదలైనందుకు సంతసం దలిపి, దేశంలో ప్రస్తుత ప్రతిష్టంభనను అంతమొందించుట చాలా అవసరమనిరి ఇండియాలో ప్రజాప్రతినిధులుగల జాతీయప్రభుత్వం ఏర్పడితేనే గాని ఫిలిం పరిశ్రమ వంటి ప్రజాహిత కార్యాలు బాగుపడవు ప్రచారానికి ఫిలిం చాలా ముఖ్యమైనది. అందువల్ల యీ పరిశ్రమ అభివృద్ధి పరచుటకు ప్రభుత్వము అన్ని విధాలా సహాయంచేయుట అవసరము.

ప్రభుత్వపక్షపాతం మంచిది కాదు

ప్రభుత్వం జారీచేసిన పలు ఆర్డినెన్సుల వల్ల ఫిలిం పరిశ్రమ అభివృద్ధికి ఆటంకం కలుగుచున్నది ముడిఫిలిం దొరకకుండా ఇబ్బందిగా నున్నది. హిందీ ఫిలిం ఉత్పత్తిదార్ల పట్ల ప్రభుత్వంపక్షపాతంకలిగి వారికి ఎక్కువ సౌకర్యాలు చూపుతున్నారు. దక్షిణ ఇండియాలోని ఫిలిం ఉత్పత్తిదార్లకు అట్టిసౌకర్యాలు చూపబడుటలేదు. హిందీఫిలింవారికి 20 కాపీలు తీయుటకు అనుమతియుండగా దక్షిణాది ఉత్పత్తిదార్లు 12 కాపీలు మాత్రమే తీయవచ్చును. ఈ రీతిని విచక్షణ జూపుట ఏ మాత్రం యుక్తంకాదు ఫిలింపరిశ్రమ విషయాలలో పరిశ్రమదార్ల అభిప్రాయాలను సలహాలను తెలిసికొంటూ ప్రభుత్వం వ్యవహరిస్తే మేలుకలుగును.

యుద్ధానంతరం భారతదేశమున ఫిలిం పరిశ్రమను అన్నివిధాలా అభివృద్ధిపరుచుటకు ఒక ఉపసంఘం నియమించి పనిచేయుట అవసరం. ప్రజాసామాన్యములో ప్రబోధం కలుగజేయుటకు ఫిలింపరిశ్రమ చాలా ఉపయోగపడును.

సహచరులకు ఫిలిం పరిశ్రమదార్లు జాతీయావసరాలను మరువకుండా ఎన్ని కష్టాలున్నూ తమ కర్తవ్యమును పాటించాలని శ్రీరామబ్రహ్మంగారు కోరారు.

అధ్యక్షోపన్యాసం అయిన తరువాత సంఘవార్షిక లెక్కలు నివేదిక చదువబడెను. శ్రీ జి. రామబ్రహ్మంగారినే తిరిగి రాబోవు వత్సరానికికూడా అధ్యక్షులుగా సంఘం ఎన్నుకొనెను.

బీహార్ కాంగ్రెస్ వాదుల సమావేశం

పాట్నా, మే 28:

ప్రస్తుతం జైళ్లలోలేని బీహార్ రాష్ట్ర కాంగ్రెస్‌వాదుల సమావేశం పాట్నాలో జూన్ 7 వ తేదీన జరుగుతుందని తెలుస్తున్నది. ప్రస్తుత రాజకీయపరిస్థితిని గురించి వీరు చర్చిస్తారు. శ్రీ కృష్ణసిన్హా, బదరీనాథ్‌వర్మ, మధురప్రసాద్ సింఘోవ్యారి ప్రసాద్, నాగేశ్వరసింగ్‌గారలు హాజరవుతారు.

చరఖా సంఘమునకు జిల్లా మేజిస్ట్రేటు నోటీసు

ఢాకా, మే 26:—

అక్రమసంఘమునకు జెందిన ఆస్తులను కారణమున, 1942 సం॥ ఆగస్టులో ఢాకా అ. భా. చ. సంఘము నుండి తీసికొనిపోయిన బట్టలను యెందుకు జప్తు చేయగూడదో తెలుపవలసినదని ఢాకా జిల్లా మేజిస్ట్రేటు సదరు చరఖా సంఘ ధర్మకర్తల బోర్డు న్యాయవాదికి నోటీసు జారీ చేసినా డని తెలియుచున్నది. (అ. ప్రె)

కాశ్మీర సంస్థాన పునర్నిర్మాణ విధానం

శ్రీనగర్, మే 24:

యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమ నిర్వహణంలో అనధికార వర్గాలకు కూడా కాశ్మీరప్రభుత్వం స్థానం ఇస్తుందని తెలుస్తున్నది.

కాశ్మీర ముస్లిముల రాయబార వైఫల్యం

జాతీయ ముస్లింవాదులకు, ఇతర ముస్లిములకు మధ్య కాశ్మీర సంస్థానంలో రాజీ కుదర్చడానికి జరిగిన రాయబారాలు విఫలమైనట్లు తెలుస్తున్నది.

హైదరాబాదులో కస్తూరిబా నిధి నసూలు

హైదరాబాదు (నైజాం), మే 28:

కస్తూరిబా స్మారకనిధికి హైదరాబాదులో రు 15,000 లు వసూలైనవని తెలుస్తున్నది.

వార్తాపత్రికల ధర తగ్గింపవలెను

దేశభాషాపత్రికాసంఘ తీర్మానము

బొంబాయి, మే 27:

దేశభాషాపత్రికలసంఘ అవసరసమావేశము నేడు అమృతలాల్ సేఠ్‌గారి అధ్యక్షతన జరిగెను. పత్రికలధర, పుటలకంట్రోలును పునర్విచారింపవలెనని ప్రభుత్వమువారు పలికిన అభిప్రాయములో సభవారు కేకేళనించిరి. పత్రికలధరను తగ్గింపవలెనని అనగా 1942 సం॥ జూలై 1 వ తేదీన అమలులో నుండిన ధరలను తిరిగి అమలు చేయవలెనని ప్రభుత్వమునకు సలహానొసంగ సభవారు తీర్మానించిరి.

శ్రీ అమృతలాల్ సేఠ్‌గారు (సూరిత సుజరాత్) సంఘమునకు అధ్యక్షులుగా నెన్నుకొనబడిరి. అ. ప్రె.

త్రైమాసిక వార్తాపత్రికల ధరల నిర్ణయం

న్యూఢిల్లీ, మే 27:

త్రైమాసిక వార్తాపత్రికలధరను వాటి పేజీలసంఖ్యను నిర్ణయిస్తూ వార్తా పత్రికల కంట్రోలు ఆర్డరుక్రింద ఒక సవరణ యీదినం గెజిటులో ప్రకటింపబడెను.

అ. ప్రె.

లండి సంస్థానంలో పన్నుల నిరాకరణ

పధ్వాస్‌మకాం, మే 25:

లండి సంస్థానంలో కొన్ని తాలూకాలందు ప్రజలు సంస్థానానికి చెల్లించవలసిన కుంకాలు పన్నుల వసూళ్ల సందర్భంలో ఆస్తుల జప్తీలు జరుగుచున్నవి. ప్రజలు వెనుక నిళ్ళయించినరీతిని దౌర్జన్యరహితమైన సహాయనిరాకరణపద్ధతిని అవలంబిస్తున్నారు. ఇప్పటికి సంస్థానాధికారులు రెండు తాలూకాదార్ల ఆస్తులను జప్తుచేశారు. వారు ఏ మాత్రం నిరోధించలేదు.

24 తాలూకాలవారు మే 24 వ తేదీని అంకేవాలీయాలో సభచేసి, తమ ఆస్తులు జప్తుచేసినప్పటికి తాలూకాదార్లు ఆగహం చెందకుండా శాంతముగా నున్నందుకు ప్రజలను అభినందిస్తూ గాంధీజీ యొక్క దౌర్జన్యరహితమైన సహాయ నిరాకరణపద్ధతిలో విశ్వాసం ప్రకటిస్తూ తీర్మానాలు గావించారు. మహాత్మాగాంధీగారు సంపూర్ణఆరోగ్యం పడయునే యీ తాలూకాదార్ల రాయబారం వారు గాంధీజీని దర్శించి వారి సలహాలను ఆశీర్వాదమును బడయ నెంచియున్నారు.

(అ. ప్రె)

ఆంగ్లభాషాదేశాల సమ్మేళన

న్యూయార్క్, మే 27:—

"ఇంగ్లాండు, అమెరికా దేశాలు రెండూ, ప్రపంచ వ్యవహారాలన్నిటిలోనూ ఇపుడు 'మమేకంగా' కలసి వ్యవహరిస్తున్నవి. ఇరువదియైదు సంవత్సరాల క్రిందట, ఆంగ్లభాషావాదులసమ్మేళనం వారు అంకురార్పణ మొనర్చిన ఆదర్శం యొక్క ఫలితమే ఇది." అని హాలీఫాక్సు ప్రభువు నేడు ఆంగ్లభాషను మాట్లాడే వివిధ జాతుల సమ్మేళనపు, దీక్షా స్వీకారోత్సవ సందర్భంలో ప్రసంగిస్తూ ప్రకటించారు.

పంజాబుప్రధానిపైచర్య

1-వ పేజీ తరువాయి

యూనియనిస్టుపార్టీలోని మహమ్మదీయసభ్యులంతా ముస్లింలీగు సభ్యులవటంతోనే యూనియనిస్టుపార్టీ అనేది అంతరించి పోయింది. ఇక ఏదైనా వుంటే మొదట యూనియనిస్టు పార్టీలో సభ్యులుగ నున్న ఇతర మతస్తులగు సభ్యులతో కలసి పనిచేయటం అనే దొక్కటే మిగిలివుంది, గాని అంతకంటె పార్టీ అనేది లేనే లేదు. ముస్లింలీగు పార్టీ సభ్యులంతా, ముస్లింలీగు యొక్క క్రమశిక్షణకు లోబడి లీగువారు చెప్పినట్లు వర్తించాలి.

కేంద్ర ముస్లింలీగు నాయకుడగు జిన్నాగారిచ్చిన సలహా నుల్లంఘించి పంజాబు ప్రధానిపై క్రమశిక్షణకు ప్రతికూలంగా ప్రవర్తించెను కనుక, ముస్లింలీగు సభ్యత్వానికి అర్హుడుగాడు.

యూనియనిస్టుపార్టీ సిద్ధాంతాలు ముస్లింలీగు సిద్ధాంతాలు భిన్నమైనవి. యూనియనిస్టుపార్టీ నిర్మాతమగు సర్ ఫజులుల్ హుస్సేనుకు మత కలకక్షులు ఇతర ప్రాంతాలవారు వచ్చి పంజాబు వ్యవహారాలలో జోక్యం కలుగజేసుకోవడం ఇష్టంలేదనీ, పంజాబు మహమ్మదీయులు ఆ సిద్ధాంతాలనే అనుసరించాలనీ మాలిక్ సాహెబ్ అన్నారు. అంటే తాను ఒక్కడు ముస్లింలీగుపై తిరుగుబాటు చేయడమే గాక, ఇతర మహమ్మదీయులను గూడా అట్టి తిరుగుబాటుకు ప్రోత్సహించాడు అన్న మాట ఏ సంస్థయు ఇట్టి చర్య సహించదు."

మహామ్బ్స్ పిల్సు

అనలైన దాంపత్యసౌఖ్యమునకు

వానిలేకయే చురుకుగాను, గ్యారంటీగాను పనిచేయును. పిన్నలు పెద్దలుకూడ ఉపయోగింపవచ్చును. సంపూర్ణయౌవనమునకు పదిమాత్రలుగల ఒక పెట్టె చాలును. ఏ వయసులోనైన, యే సమయాన గూడ ఒక మోతాదు అయినప్పటికి అద్భుతంగా గుణమిచ్చును. "మహామ్బ్స్ పిల్సు" అనగా - పేరొందిన డాక్టరు మహామ్బ్స్ వైట్ పిల్సు - ఈనాడే తీసికొనుట ప్రారంభించి, నిండు యౌవనము దాంపత్యసౌఖ్యము నెందుకు పొందకూడదు. ధర పెట్టె 1-కి రు. 10 పోస్టేజి ప్రత్యేకము. అందరు పెద్దకెమిస్టులవద్ద దొరకును.

ఏజంట్లు: అప్పా అండ్ కో., 286, వైనాబజారరోడ్డు, మద్రాసు.



యువతీ మణులకు వరప్రసాదం

"విజయ గర్భినాల్" గర్భాశయ సంబంధమైన జబ్బులను పోగొట్టు అమోఘమైన టానిక్. సాధారణ బలహీనతను పోగొట్టి స్త్రీలకు మంచిపటుత్వ మొసంగును.

THE VIJAYA PHARMACY, TRICHUR.

2

"బైసురేటెడ్" మెగ్నీషియా

BISMAG
REGD TRADE MARK

(సంగ్రహంగా "బిస్మాగ్")

ఇప్పటి 'బిస్మాగ్' కార్టన్‌కు బదులు యుద్ధసమయపు ప్యాకింగులో అమ్మబడును. ప్రతి సీసామీద 'బిస్మాగ్' సీలు చూచుకొనుడు.

ఖరీదు: చిన్నపైజుకు రు. 1-2-0, పెద్దపైజుకు రు. 2-4-0 కంటె హెచ్చు యివ్వవద్దు.

భోజనవేళకు

అజీర్ణము, పిత్తము, వాయువు, తజిలేర కడుపులోని బాధలకు స్వస్తి చెప్పండి. "బైసురేటెడ్" మగ్నీషియా "Bisurated" Magnesia అలవర్చుకొనండి. భోజనం వద్ద ఒక చెమిచాడు కొద్దినీళ్లలో వేసి పుచ్చుకొనండి లేదా 4 లేక 5 బిళ్లలు భోజనవేళకు వేసుకొనండి. అప్పటికప్పుడే కూడుకొనియున్న అధికి ఆమ్లాన్ని సమపరచును. కడుపులో మంటతగ్గించును. నేడే ప్రారంభించుడు. No. 3

బిస్మాగ్ లిమిటెడ్,
బ్రేడన్ రోడ్డు, లండన్, ఎన్. 18.

వెంటనే మీరు సుఖముగా నుందురు

కేరళ వాష్ వెల్

సబ్బుతో గుడ్డలు వుతుక్కొని ఆదాచేసుకోండి

వాష్‌వెల్ ఏవిధంగా వుపయోగించి ఆదాచేస్తుందో చూడండి:

కొంచెం వాష్‌వెల్‌తో రుద్దితే నురుగు పుష్కలంగా వస్తుంది. కొంచెం సబ్బు చాలును — అందుచేత సబ్బులో ఆదా అవుతుంది.

దానినురుగుతో ఉతికినగుడ్డలు చాలకాలం మన్నుతవి - అందుచేత గుడ్డలలో ఆదా.

వాష్‌వెల్ నురుగుతో గుడ్డలు శీఘ్రంగా తెల్లబడి శుభ్రంగా వుంటవి — ఈవిధంగా కాలంలో ఆదా అవుతుంది.

దానినురుగు గుడ్డల్లోవున్న మురికినంతా సులభంగా లాగివేస్తుంది—అందుచేత కాయకష్టం తగ్గుతుంది.

వాష్‌వెల్ సరసమైన ఖరీదులో దొరకు గుడ్డలసబ్బు—అందుచేత ఖరీదులో ఆదా అవుతుంది.

తయారుచేసింది.

కేరళ సోప్ యిన్‌స్టిట్యూట్, కాలికట్.

K. S. I.

మా ప్రొడక్టులు.....

డక్ బ్యాక్

వాటర్ ప్రూఫులు

మరియు

రబ్బరుగుడ్డ	గాలి రంగులు
వేడినీళ్ల సంచులు	గాలి కుషనులు
మంచుగడ్డ సంచులు	సర్జికల్ తొడుగులు
గాలితలదగలు	సర్జికల్ గుడ్డలు వగైరా

మరియు

వాటర్‌ప్రూఫ్ ప్రయాణ పరికరములు

* ఇండియా అంతటను వాడబడుచున్నవి *

BENGAL WATERPROOF WORKS(1940)Ltd.

Factory and Head Office:—PANIHATI, 24-Parganas (BENGAL)
Nagpur Factory:—Cotton Market, Ghat Road, Nagpur.
Bombay Branch:—377, Hornby Road, Fort, Bombay.
Calcutta Show rooms;—12, Chowringhee and 86, College St.

వేజీలు **వస్తుగుణప్రకాశిక** వెల
1168 5-0-0

ఆయుర్వేదభూషణ, వేటూరి వానుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లను తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు, నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభికర్షింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషను పేరు తెలుపునెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతి పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G.T.Madras.